## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِیْ عُمْرِہٖ وَاَمْرِہٖ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 8

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

22 ఫిబ్రవరి 2018, 05 జమాది ఉస్సాని 1439 హి.ఖ, 22 తబ్లీఘ్ 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

كُلُوْا وَاشْرَبُوْا مِنْ رِّزْقِ اللّٰہِ وَلَا تَعْثَوْا فِی الْاَرْضِ مُفْسِدِیْنَ

(سورۃ البقرۃ :61)

**అల్లాహ్ ప్రసాదించినది తినుడు, త్రాగుడు. భూమిపై కలహాలు రేపుచు అశాంతిని కల్గించకుడు.**

---

**దేవుని అనుగ్రహము మరియు అతని వరముల ఆధారముగా ఆ ఇమాం మహ్దీని నేనే అని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను. నేను ఆధ్యాత్మిక పరంగా శిలువను ఖండించి, భేదాభిప్రాయాలను దూరం చేయుటకు పంపబడ్డాను.**

**ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేటి కాలంలో ఇమాం మహ్దీగా అల్లాహ్ తాలా ఎవరిని ప్రకటించాడు, మరియు సాధారణ ముసల్మానులు, ఆరాధకులు, సత్య స్వప్నములు తిలకించువారు, సువార్త వాణులు పొందువారు ఈ కాలంలో ఎవరిని అనుసరించాలి. కావున దేవుని అనుగ్రహము మరియు అతని వరముల ఆధారముగా ఆ ఇమాం మహ్దీని నేనే అని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను. అందుకు తగిన చిహ్నములు, అర్హతలను అల్లాహ్ తాలా నాలో ఏకం చేశాడు. ఈ శతాబ్దపు ప్రారంభములో అతడు నన్ను అవతరింపజేసెను. ఈ శతాబ్దపులోని 15 సంత్సరాలు కూడ గడిచిపోయాయి. నేను అవతరించిన సమయంలో ఇస్లాం సిద్ధాంతాలన్ని భేదాభిప్రాయాలతో నిండిపోయాయి. ఏ సిద్ధాంతం కూడ విభేదించకుండ లేదు. అదే విధముగా మసీహ్ అలైహిస్సలాం అవతరణను గూర్చి తప్పుడు అభిప్రాయాలు వ్యాపించాయి. ఆ అభిమతంలో కూడ ఎన్ని భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయనగా, కొందరు మసీహ్ సజీవంగా ఉన్నడని విశ్వసించగా, మరి కొందరు అతడు మరణించాడని విశ్వసించసాగిరి. కొందరు శరీరంతో అవతరించునని నమ్మకం పెంచుకోగా, మరి కొందరు ప్రతి రూపంలో అవతరించెదరని నమ్మడం ప్రారంభించిరి. కొందరు వారిని తూర్పు దేశాలలో అవతరించెదరని ఎదురు చూస్తుండగా, మరి కొందరు మక్కాలో మరి కొందరు బైతుల్ ముఖద్దస్‌లో వారిని దింపుటకు ప్రయత్నించసాగిరి. కొందరు ఇస్లాం సైన్యంతో అవతరించునని, మరి కొందరు భారతదేశంలో అవతరించునని ఎదురు చూడసాగిరి. ఈ వివిధ అభిప్రాయాలు, వివిధ అభిమతాలే సరైన తీర్మాణం చేయు ఒక న్యాయమూర్తిని కోరుకుంటున్నాయి. కావున ఆ న్యాయ మూర్తిని నేనే. నేను ఆధ్యాత్మిక పరంగా శిలువను ఖండించి, భేదాభిప్రాయాలను దూరం చేయుటకు పంపబడ్డాను.

**(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 495)**

---

**(123వ జల్సా సాలాన ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేదిక. (ప్రారంభ రీత్య 126వ సం॥)**

## అహ్మదియ్యా కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రదముగా 123వ వార్షిక జల్సా నిర్వాహణ.

**ముస్లిం టెలివిజన్ ఆఫ్ అహ్మదియ్యా ద్వారా జల్సాలో పాల్గొన్న వారిని ఉద్దేశించి జల్సా ముగింపు కార్యక్రమములో ప్రత్యక్ష ప్రసారంలో సయద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**

**+ 44 దేశాల ప్రతినిధులు, 20,048 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**

**తహజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**

(గత సంచిక తరువాత)

చివరికి అల్లాహ్ తాలా వారి దుఆలను ఆమోదించెను, పరిశుద్ధఆత్మ కల్గిన జిబ్రాయిల్ దేవదూత ద్వారా పరమపవిత్రమైన గ్రంథమును ఇచ్చి వారి (స) వద్దకు పంపెను. వారి (స) ప్రియమైన దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఒక కవితలో ఈ విధముగా వ్రాసిరి.

نور لائے آسماں سے خود بھی وہ اک نور تھے
قوم وحشی میں اگر پیدا ہوئے کیا جائے عار

ఆ ఆకాశ కాంతితో అంధాకారవు ప్రాంతాన్ని ప్రకాశింపజేయుటకు, మార్గభ్రష్టత్వంలో పడిపోయిన మానవజాతిని వెలుగులు జిమ్మే స్థూపాలపై అధిరోహింప జేయుటకు వారి(స) ఆదేశమివ్వబడెను. بَلِّغْ مَآ اُنْزِلَ اِلَیْكَ అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం !, నేటి నుండి అవతరించనున్న పవిత్ర ఖుర్ఆన్ యొక్క ప్రతి సూక్తిని నీవు ప్రజలకు వినిపించి, వారితో వ్రాయించి, వారితో గుర్తుచేయించు బాధ్యత నీపై గలదు. అంతేగాకా ప్రతి ఆదేశాన్ని ఆచరణాత్మకముగా ఆచరించి చూపవలెను. وَاِنْ لَّمْ تَفْعَلْ ఒకవేళ నీవు ఈ పవిత్ర కార్యమును ఆచరించనిచో فَمَا بَلَّغْتَ رِسَالَتَہٗ నీవు నా సందేశాన్ని చేరవేసిన వాడవు కావు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ధర్మ ప్రచారాల విశ్వాసపు ఘటనలెన్నో వారు వినిపించారు. అందులో తఆఇఫ్‌కు చెందిన ఘటన కూడ కలదు. మరల వారు ఇలా తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన మత ప్రచారాలన్నింటిలో తఆఇఫ్ ప్రచారం మరవలేనిది. మక్కా నుండి 40 మైళ్ళ దూరంలో గల త ఆఇఫ్ పట్టణములో ఒక స్వతంత్రము పొందిన సేవకుడు జైద్ తో పాటు వెళ్లిరి. అక్కడ ఇతర గ్రామ పెద్దలతో పాటు, సఖీఫా వర్గానికి చెందిన ముగ్గురు కుల పెద్దలు కూడ గలరు. వారితో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి అమ్మమ్మ వైపు నుండి బంధుత్వం కూడ గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాం ధర్మ ప్రచారం చేసిరి. ఆ తరువాత మక్కాలోని ఖురైష్ వర్గీయుల వ్యతిరేకతను గూర్చి వివరించి సహాయమును కోరిరి. ఇది విన్న తరువాత వారిలో ఒక పెద్ద ఇలా అనెను. “ ఒకవేళ నిన్ను దేవుడే సందేశహరునిగా పంపినచో అతడు ఖాబా గృహ చాదర్‌ను చింపుతున్నాడా?, ” రెండవ వ్యక్తి ఇలా అనెను. “ సందేశహరునిగా పంపడానికి దేవునికి నీవు తప్ప మరెవ్వరు దొరకలేదా?,” మూడవ వ్యక్తి ఇట్లనెను. “ దేవుని సాక్షిగా చెప్తుతున్నాను. నేనునీతో మాట్లాడడానికి కూడ ఇష్టపడదం లేదు.” (ఇబ్నే హష్షాం) ఆపై ఈ నగరం నుండి వెంటనే వెళ్లి పొమ్ము! అని హెచ్చరించిరి. కేవలం హెచ్చరించడమే కాకుండా కొందరు బానిసలను,

( 10 వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:- (6వ భాగం)**

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.**

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

మరల అల్లాహ్ తాలా ఆ అభిమానికి ఏ విధముగా అనుగ్రహించాడో చూడండి. వారు పరమపదించిన తరువాత బహిస్తి మఖ్బరాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమాధికి కొన్ని గజాల దూరంలోనే వారిని సమాధి చేసిరి. ఆ తరువాత నాలుగోడల పవిత్ర స్థలంలో వారి సమాధి కూడ చేర్చబడింది.

దైవమార్గములో ఖర్చు చేయు భాగ్యం మానవునికి దేవునిపై నమ్మకం ఏర్పడినప్పుడే కల్గుతుంది. ఈ విషయంలో హజ్రత్ సూఫి అహ్మద్ జాన్ (ర) లుధియాన్వి గారి ఆదర్శవంతమైన ఉదాహరణను గుర్తుంచుకోవలెను. వారి పుత్రరత్నం హజ్రత్ సాహెబ్జాదా పీర్ ఇఫ్తికార్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి: మా ఇంట్లో ఎలాంటి ఖర్చు ఉండేది కాదు. మా తండ్రిగారు మా తల్లిగారిని ఇలా ప్రశ్నించిరి. పిండి ఉన్నదా? లేదని సమాధానం వచ్చినది. డబ్బులు ఉన్నవా? లేవని సమాధానం వచ్చింది. వంట చెరుకు ఉన్నదా? అందుకు కూడ పై సమాధానమే వచ్చింది. జేబులో చేయిపెట్టి చూడగా రెండు రూపాయలు దొరికినవి, మరల ఇట్లనిరి. వీటితో ఇన్ని అవసరాలు పూర్తికావు. కావున నేను ఈ రెండు రూపాయలతో వ్యాపారం చేయుదునని చెప్పి, ఆ రెండు రూపాయలను ఒక పేదవానికి ఇచ్చి, తాను నమాజ్ సల్పుటకు మస్జిద్‌కు వెళ్ళిరి. దారిలో అల్లాహ్ తాలా 10 రూపాయలు వారికి పంపెను. తిరిగి వచ్చి ఇట్లనిరి: తీసుకో నేను వ్యాపారం చేసాను. ఇప్పుడు సరుకులన్నింటిని తీసుకరమ్ము. దైవ మార్గములో ఖర్చు చేయడం వలన ధనంలో తరుగుదల ఏర్పడదు, వృద్ధి చెందును.

**(ఇనఅమాతే ఖుదావంద్ కరీం పుట 221-222, రచయిత, హజ్రత్ సాహెబ్జాదా పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ (ర) లుధ్యాన్వి గారు)**

ధర్మ మార్గములో ధన త్యాగము చేయు ఒక అద్భుత, వైభవోపేతమైన ఉదాహరణను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడు హజ్రత్ చౌధ్రి ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ (ర) గారిది గలదు. లండన్ మిషన్ హౌజ్‌లో 60 దశాబ్ద కాలంలో ఒక ప్రణాళికను రూపొందించడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్య బ్రిటన్ యొక్క కేంద్రంలో ఉన్నటువంటి రెండు పురాతన కట్టడాలను కూలగొట్టివాటిలో ఒక పెద్ద ప్రాగంణమును, కార్యలయములను, రెండు పెద్ద నివాస స్థావరాలను, ఒక చిన్న నివాస స్థావరమును నిర్మించాలని నిర్ణయించిరి. ఆ నిర్మాణంనకు కావలసిన డబ్బు ఒక లక్ష పౌండ్ ఆ సమయంలో జమాఅత్ వద్ద లేకుండెను. జమాఅత్ అవసరం కోసం బ్యాంక్‌లో ఋణం తీసుకోవడం కూడ జమాఅత్ నిబంధనలకు విరుద్ధం.

ఎంత ఆలోచించిన, ఎలాంటి నిర్ణయాలు తీసుకుందామనుకున్నా ఎలాంటి మార్గము కనబడడం లేదు. చివరికి చౌధ్రి గారితో మీరు ఇంత మొత్తంను సమకూర్చగలరా? తరువాత కాలంలో కొద్ది కొద్దిగా చెల్లించెదమని విన్నవించుకోగా, అందుకు వారు సమ్మతం తెల్పిరి. పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల అనుసారం ఈ ప్రక్రియ కోసం ఒక నిబంధనను ఏర్పాటు చేయడం జరిగింది. చౌధ్రి గారు జమాఅత్ అవసరాల కోసం ఒక లక్ష ఫౌండ్‌లను చెల్లించెదరు. జమాఅత్ బాధ్యతగా ఒక నిర్ణయిత సమయంలో ఆ ధనమును తిరిగి ఇచ్చివేయును అనునది ఆ నిబంధన సారాంశం. ఒక రోజు సాయంత్రం వ్రాయించబడిన నిబంధనను చౌధ్రి గారి ఇవ్వడం జరిగింది. అందుకు చౌధ్రి గారు నేను నిబంధనలను క్షుణ్ణముగా చదివిన తరువాత సంతకం చేసి ఉదయం ఇచ్చెదనని వారికి తెల్పిరి.

మరుసటి రోజు ఉదయం చౌధ్రి గారు ఇలా తెల్పిరి. నేను ఈ విషయంపై ఎంతో ఆలోచించగా, ఎంతో విశ్వాసంతో పరిశీలించగా, నా మనస్సు నాతో ఓ జఫరుల్లాహ్ ఖాన్ ! నేడు నీవు ఉన్న ఈ స్థాయి జమాఅత్ అహ్మదియ్య పెట్టిన భిక్ష, నీవు సాదించినందతయు కేవలం ఈ జమాఅత్ శుభముల ప్రతిఫలమే. అలాంటి ఈ ఉపకార జమాఅత్‌కే నీవు ధనమును అప్పుగా ఇస్తున్నావా? అన్ని క్షోభించింది. ఈ విషయంలో నా మనస్సు నన్ను హీనుడిని చేసింది. నా ఆలోచనల పట్ల నేను సిగ్గుతో తల దించుకున్నాను. చాలా అధికముగా ప్రాయశ్చిత్తం చేసుకున్నాను. మీరు అడిగిన డబ్బును అప్పుగా కాకుండా కృతజ్ఞత పూర్వకముగా జమాఅత్‌కు అందించాలని నేను ఆ సమయంలోనే నిశ్చయించుకున్నాను. ఈ విషయంను తెల్పుచూ వారు నిబంధనలతో కూడిన పత్రంను చింపివేసిరి. ఆ సమయంలోనే ఒక లక్ష ఫౌండ్ల చెక్‌ను జమాఅత్‌కు అందించడం జరిగింది. ఆపై ఈ విషయాన్ని కేవలం ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ (ర) గారికి తప్ప నా జీవితంలో మరెవ్వరికి తెలియకూడదని వేడుకొనిరి. త్యాగం, అంకితం, స్వచ్ఛతలలో ఎంతో ఉత్తమ నిదర్శనంను స్థాపించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులలో ధన త్యాగం చేయు స్ఫూర్తి ఎంతగా అలవర్చుకున్నదనగా, అవి నూతన ఉదాహరణలను కూడ నెలకొల్పడం జరిగింది. అమితమైన త్యాగస్ఫూర్తి గల ఒక చిన్న ఉదాహరణను మీ ముందు ప్రస్తావించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడు సాయిస్ దీవాన్ షా గారు (ర) తాను పదే పదే ఖాదియాన్ వచ్చుటకు గల కారణాన్ని వివరిస్తూ ఇలా తెల్పిరి: "నేను పేదవాడిని, చందా చెల్లించు స్థోమత లేదు. అందుకే నా తలపై గల చందా హక్కును తీర్చుకొనుటకు ఖాదియాన్ అతిథి గృహంలో ఉన్న మంచాలకు అల్లికలు చేయుటకు నేనే ఖాదియాన్ వస్తుంటాను. "

**(అస్‌హాబ్ అహ్మద్ సంపుటి 13, పుట 9)**

ధనము ఉన్నప్పుడు కోరికలను, అవసరాలను త్యజించి దైవ మార్గంలో ఖర్చు చేయడమనేది నిశ్చయముగా ధైర్యంతో కూడిన పని. ఘనమైన పుణ్యఫలముకు అర్హున్ని చేయును. కాని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ దైవమార్గంలో ఖర్చు చేయడం, ఆపై తనవద్ద నున్నందతయు సమర్పించడం నిశ్చయముగా సహనం, త్యాగానికి అతి పెద్ద ప్రతీక. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక అనుచరుడి ఘటనను మీకు తెలిపెదను. వారినే కలిసే అదృష్టం ఈ ధీనుడికి లభించింది. హజ్రత్ బాబ్ ఫకీర్ అలి (ర) గారు అమృతసర్‌లో ఉండేవారు. హుజూర్ గారి నుండి చందా సేకరించువారు వచ్చిరి. నగదు రూపంలో ధనం ఇంట్లో లేకుండెను. ఆ సమయంలో వారి వద్ద సుమారు అరకిలో పిండి ఉన్నది. వారు ఆ పిండినే చందాగా చెల్లించిరి. ఆ రాత్రి వారు, వారి కుటుంబ సభ్యులు అందరు ఆకలితోనే నిద్రించిరి.

**(అల్ ఫజల్ 18 జనవరి, 1977)**

ధన త్యాగం చేయువారి ప్రామాణికం వారు చెల్లించే ధనముతో కాకుండా వారి స్వచ్ఛత, అభిమానం, సంకల్పంతో చేయు త్యాగంపై ఆధారపడి ఉండును. క్రీ॥శే॥హజ్రత్ మిర్జా డాక్టర్ అబ్దుల్ హఖ్ గారు అడ్వకేట్ సర్గోదా గారు ఒక అహ్మది మహిళకు చెందిన ఘటనను పదే పదే వినిపించేవారు. పట్టణంలో ఆ మహిళ పని మురికి కాలువను శుభ్రం చేయువారికి మంచినీళ్ళు త్రాగించడం. అందుకు ఆమెకు ప్రతి నెల 32 రూపాయలు జీతం లభించేది. అందులో ఆ మహిళ 20 రూపాయలను క్రమం తప్పకుండా చందాగా చెల్లించేవారు. కేవలం 12 రూపాయలతో తమ ఇంటిని కొనసాగించేవారు. త్యాగపూరితమైన ఈ ప్రామాణికం ఎంతో ఈర్ష్యను పెంచునది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. అనేకులకు ఇదొక గుణపాఠం కూడ.

ఖాదియాన్‌లో గల ఒక దర్వేష్ యొక్క అభిమానపు త్యాగస్ఫూర్తిని చూసినచో హృదయం చలించును. శంషోద్దీన్ (ర) గారు శారీరపరంగా వికలాంగులు. ఒక చిన్నపాటి గుడిసెలో రోజంతయు పడి ఉండేవారు. 1905వ సం॥లో వసియ్యత్ వ్యవస్థ ప్రారంభమైనది. వీరు 1919 లో ఆ వ్యవస్థలో చేరిరి. వారు చూడడానికి వికలాంగులే అయినను, హృదయ పరంగా ఎంతో స్వయంభువులు. వారి అంకిత భావంను చూడండి. 1901 నుండి చందా వసియ్యత్ చెల్లించడం ప్రారంభించిరి. కేవలం వారు తమ జీవితపు చందానే గాకా తరువాత కాలపు చందాను కూడ చెల్లించిరి. వీరు 1990 వరకు గల చందా వసియ్యత్‌ను చెల్లించిరి. వాస్తవానికి వారు 1950లోనే పరమపదించిరి. ఒక రకముగా చూసినచో వారు తమ ఆచరణల ద్వారా నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ కాలంలోని అహ్మదీయులలో చేరినచో ఎంత బాగుండును, అదే విధముగా నేను 1990 వరకు జీవించి ఇస్లాంకు సేవ చేసినచో ఎంత బాగుండునో అని వారి త్యాగస్ఫూర్తిని తెల్పిరి. ఈ త్యాగస్ఫూర్తి ఒక వికలాంగుడిది. ఎటు కదలలేని స్థితి వారిది. ప్రక్కకు కూడ తిరుగలేని స్థితి వారిది. పలకడం కూడ సరిగా రాదు వారికి. కాని వారి హృదయం ఎంతటి త్యాగస్ఫూర్తితో నిండి ఉన్నదో చూడండి.

**(సేకరణ: వాడిపోయిన పూలు. (వో ఫూల్ జో ముర్ఝా గయే) రచన, ఫయిజ్ అహ్మద్ గుజరాతి, భాగం 1, పుట 60-62)**

(రాబోవు సంచికలో)

# జుమా ప్రసంగము

సుదీర్ఘ కాలముగా జమాఅత్‌కు సేవలందిస్తున్న గౌ॥ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు రెండు రోజుల క్రితం పరమపదించిరి. -اناللہواناالیہراجعون. అల్లాహ్ తాలా వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ఆధ్యాత్మిక, రక్తపరమైన రెండు రకాల బంధుత్వమును అనుగ్రహించెను. ఈ ప్రపంచమునకు వచ్చిన ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు వెళ్లిపోవడమనేది అల్లాహ్ తఆలా చట్టము. ప్రతి వస్తువు అంతరించి పోవును, కేవలం అల్లాహ్ తఆలా ఉనికి మాత్రమే శాశ్వతముగా ఉండును. అల్లాహ్ తఆలా ప్రసాదించిన ఈ ప్రాపంచిక జీవితమును సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నించు వారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించు వారే అదృష్టవంతులు.

జీవితం సార్థకము కావాలని కోరుకునే వారి విధానం ఈ విధముగా ఉంటుంది. వారికి ఎంతో ఆందోళన ఉండేది. అంకిత స్ఫూర్తిని అర్థము చేసుకుంటూ తమ బాధ్యతలను నిర్వర్తించే పావనులు వారు. ఇక్కడి సమయం ప్రకారం సుమారు ఉదయం 10 గంటలకు మరణించిరి. వారికి 85 సంవత్సరాలు ఉండెను. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనువలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రథమ కుమారులైన హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి మనువలు. హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ రజియల్లాహు అన్హు గారి కుమారులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనువలైన హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ గారు తమ తండ్రి మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి కంటే ముందే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహ్ వలస వెళ్ళేటప్పుడు రబ్వా నుండి కరాచి వరకు వెళ్ళిన బృందములో వీరు కూడ వుండిరి. అదే విధముగా అనారోగ్యముతో ఉన్నా కూడ 2010 సం॥లో 28 మేన లాహోర్‌లో సంభవించిన సంఘటన సమయంలో వారు ఆ కిష్ట పరిస్థితులలో ఎంతో సాహసోపేతముగా సమస్యలన్నింటిని పరిష్కరించిరి. మండుచున్న నిండు ఎండా కాలములో కూడ అమరుల ప్రతి ఒక్కరి జనాజా నమాజ్‌ను స్వయముగా చదివించి, సమాధి చేయుటకు వెళ్ళేవారు.

హజ్రత్ మియాం సాహెబ్ గారు ఖిలాఫత్ పట్ల చూపిన అభిమానమునకు, విధేయతకు నిదర్శనముగా నిలుస్తూ జీవితపు చివరి క్షణాల వరకు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నెరవేర్చుటలో ఎలాంటి చిన్నపాటి అంశంను కూడ విస్మరించలేదని, దేవుని హక్కులను, అతని దాసుని హక్కులను నెరవేర్చుటలో తమ జీవితం మొత్తమును ఖర్చు చేశారని నేను సాక్ష్యమివ్వగలను. వారి వద్ద జమాఅత్ యొక్క అత్యుత్తమ పదవి ఉన్నప్పటికి ఎంతో న్యాయబద్ధత, ఉత్తమ సుగుణాల కలయికతో నిబంధనలను పర్యవేక్షించేవారు.

ఇది వారి సత్యతకు స్వచ్ఛతకు నిదర్శనం. అల్లాహ్ తాలా వారి సంతానానికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించు గాకా!. అల్లాహ్ తాలా జమాఅత్ కోసం, ఖలీఫాల కోసం విధేయత, స్వచ్ఛత గల వ్యక్తులను అధికముగా ప్రసాదించుగాకా!.

సోదరుడు మియాం ఖుర్షీద్ అహ్మద్ జీవితమంతయు ఖిలాఫత్ నీడలో గడిపిరి. చివరి శ్వాస వరకు జమాఅత్‌కు సేవలందించిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!, వారి సేవలను స్వీకరించుగాకా!, అనంత శుభములతో, అనుగ్రహములతో వారిని సత్కరించుగాకా!, వారు తమ పూర్తి హక్కులను నిర్వహించిరి. వారు సత్యాన్ని వ్రాసిరి. నిశ్చయముగా వారు తమ హక్కులను నెరవేర్చినారు.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 19 జనవరి 2018 (19 తబ్లీఘ్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

సుదీర్ఘ కాలముగా జమాఅత్‌కు సేవలందిస్తున్న గౌ॥ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు రెండు రోజుల క్రితం పరమపదించిరి. -اناللہواناالیہراجعون. అల్లాహ్ తాలా వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ఆధ్యాత్మిక, రక్తపరమైన రెండు రకాల బంధుత్వమును అనుగ్రహించెను. ఈ ప్రపంచమునకు వచ్చిన ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు వెళ్లిపోవడమనేది అల్లాహ్ తఆలా చట్టము. ప్రతి వస్తువు అంతరించి పోవును, కేవలం అల్లాహ్ తఆలా ఉనికి మాత్రమే శాశ్వతముగా ఉండును. అల్లాహ్ తఆలా ప్రసాదించిన ఈ ప్రాపంచిక జీవితమును సద్వినియోగము చేసుకొనుటకు ప్రయత్నించు వారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించు వారే అదృష్టవంతులు. ఒక సత్పురుషునితో లేదా దైవ మిత్రునితో లేదా ప్రవక్తతో రక్త సంబంధముండుటయే తమ జీవితమును సఫలీకృతము మరియు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారిగా చేయదని, మానవుని స్వంత పనులు, కర్మలు మాత్రమే అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారిగా చేయుననే విషయము వారు గ్రహించెదరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా రజియల్లాహ్ అనుహాతో "ఫాతిమా నీవు నా కుమార్తె అయినందున నీవు దేవుని ప్రీతిని పొందలేవు, అతని ప్రీతిని పొందుటకు అతని ఆదేశాలకు అనుగుణముగా జీవనము కొనసాగింపుము. ఇది సాధ్యమైనప్పుడు మరల అల్లాహ్ తాలా నా ప్రయత్నాలను ఆమోదించాలని, జీవితం సార్థకం కావలనే భయమును కల్గి ఉండుము" అని పదే పదే గుర్తు చేసేవారు.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 343)

వారిని గూర్చి నాకు స్వయముగా తెలుసు. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారితో చాలా కాలముగా వ్యక్తిగత అనుబంధముండెను. వారిని మంచిగా గమనించే అవకాశము లభించెను. వారు ఎంతో వినయముతో తమ అంకిత భావాన్ని నేరవేర్చుటకు, తమ బాధ్యతలను పూర్తిగా నిర్వహించుటకు ప్రయత్నించిరి. వంశపరమైన గర్వమును వారెన్నడు ప్రదర్శించలేదు. గత సంవత్సరం జల్సా (ఇంగ్లాండ్ వార్షిక సభ) సందర్భమున ఇక్కడికి వచ్చినప్పుడు తమ జీవితం సార్థకము కావాలనే ఆవేదనను నాతో పంచుకున్నారు. ఆపై ఒక వ్యక్తిని గూర్చి ఒక కథనము ఉదాహరణగా వినిపించిరి. ఒక దైవజనుడు ఉండేవాడు. అతడు మరణించు సమయంలో ఇప్పుడు కాదు. ఇప్పుడు కాదు అని ఉచ్చరిస్తూ, చివరికి ప్రాణం వదిలెను. వారి శిష్యులలో ఒకరు ఎందుకు గురువుగారు ఇప్పుడు కాదు, ఇప్పుడు కాదు అని ఉచ్చరించాడు. అందుకు గల కారణమేమిటి? తెలుసుకుందామని చాలా దుఆలు చేసెను. ఒక రోజు ఆ శిష్యుడు తన గురువుగారిని స్వప్నంలో చూసెను. మరణసమయంలో ఇప్పుడు కాదు, ఇప్పుడు కాదు అని ఎందుకు ఉచ్చరించారని ప్రశ్నించగా, ఆ

గురువు ఇట్లు సమాధానం ఇచ్చెను." నేను మరణించు సమయంలో షైతాన్ నా వద్దకు వచ్చి నీవు నా చేతిలో నుండి తప్పించుకున్నావు. రక్షించబడ్డావు. నీవు చాలా మంచి పనులు చేశావు అని నాతో సంభాషిస్తుండగా, ఇప్పుడు కాదు, ఇప్పుడు కాదు అని నేను సమాధానం ఇచ్చాను. ఎందుకనగా తుది శ్వాసలో ఎవరు ఎలాంటి పనులు చేయుదురో వారికే తెలియదు. అందుకే నేను షైతాన్‌ను ఇప్పుడు కాదు, ఇప్పుడు కాదు అని దూషించాను, ఆస్థితిలోనే అల్లాహ్ తాలా నాకు మరణాన్ని ప్రసాధించెను. ప్రస్తుతం నేను స్వర్గంలో ఉన్నాను."

(సేకరణ మల్ఫూజాత్ సంపుటి 5, పుట 306)

జీవితం సార్థకము కావాలని కోరుకునే వారి విధానం ఈ విధముగా ఉంటుంది. వారికి ఎంతో ఆందోళన ఉండేది. అంకిత స్ఫూర్తిని అర్థము చేసుకుంటూ తమ బాధ్యతలను నిర్వర్తించే పావనులు వారు.ఇక్కడి సమయం ప్రకారం సుమారు ఉదయం 10 గంటలకు మరణించిరి. వారికి 85 సంవత్సరాలు ఉండెను. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మునిమనువలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రథమ కుమారులైన హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి మనువలు. హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ రజియల్లాహు అన్హు గారి కుమారులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనువలైన హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ గారు తమ తండ్రి మిర్జా సుల్తాన్ అహ్మద్ గారి కంటే ముందే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి.

12 డిసెంబర్ 1932 తేదీన లాహోర్‌లో వీరు జన్మించిరి. 9వ తరగతిలో చదువుచుండగా 21 ఏప్రిల్ 1945 తేదీన పన్నెండున్నర సం॥ల వయసులో తమ జీవిత అంకిత ఒప్పంద పత్రమును పూరించిరి. అనంతరం ఖాదియాన్ ఉన్నత పాఠశాల నుండి 10వ తరగతిలో ఉత్తీర్ణులైరి. తరువాత టి.ఐ.కాలెజ్‌లో విద్యనభ్యసించిరి. ఆ తరువాత హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఆదేశముతో ప్రభుత్వ కళాశాల లాహోర్ నుండి అంగ్లములో ఎమ్.ఏ. చేసిరి. 10 సెప్టెంబర్ 1956 తేదీన జీవిత సమర్పితునిగా టి.ఐ.కళాశాల రబ్వాలో చేరిరి. అక్కడ 17 సం॥లు ఆంగ్ల విభాగములో బోధించిరి. చాలా కష్టపడి పాఠ్యాంశములను బోధించేవారు. నేను కూడ వారి వద్ద విద్యాభ్యాసం చేశాను. చాలా కష్టపడి పాఠ్యాంశమును సిద్ధము చేసుకొని, బోధించేవారని అనేక మంది వారి శిష్యులు నాకు లేఖలు వ్రాశారు. వారికి వారి బోధనాంశముపై ప్రావీణ్యత ఉండేది. అందుకే విద్యార్థులు వారిని అమితంగా ఇష్టపడేవారు. 1964 సం॥లో ఇంగ్లీష్ ఫొనెటిక్ కోర్స్ కొరకు బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌పై ఒక సంవత్సరము కొరకు ఇంగ్లాండ్ వచ్చి, ఇక్కడ లీడర్స్ యూనివర్సిటిలో విద్యనభ్యసించిరి. వారు చేసిన జమాఅత్ సేవలలో కొన్నింటిని నేనిప్పుడు తెలుపుతాను. గౌ॥ మిర్జా ఖుర్షీద్ గారు 1974 సం॥లో క్లిష్ట పరిస్థితులలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్‌కు సహకరించిరి. అనగా వారికి సహకరించడం కోసం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. అందుకోసం రెండు మూడు నెలలు ఖిలాఫత్ భవనంలోనే నివాసముండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఆమోదముతో రబ్వాలో అనాథ, నిరాశ్రయ బాలల పరిరక్షణ, విద్య,శిక్షణ కొరకు 1962 సం॥ మధ్యలో ఒక వసతి గృహము "అన్నుస్రత్" ఏర్పాటు చేయబడెను. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్ దాని పేరు "మద్దె ఇమ్దాద్ తులబ" అని పెట్టిరి. 1978 సం॥ నుండి 1983 సం॥ వరకు ఈ శాఖకు వారు పర్యవేక్షకులుగా సేవలందించిరి. ఆ తరువాత ఈ పర్యవేక్షణ విద్యాశాఖ (నజారత్ తాలీమ్)కు అప్పగించబడింది.

30 ఏప్రిల్ 1973 తేదీన వారు నాజిర్ ఖిద్మతె దర్వేషాన్‌గా నియమితులైరి. 1 మే 1976 నుండి 1988 వరకు వారు ఎడీష్నల్ నాజిర్ ఆలాగా సేవలందించిరి. వివిధ కమిటీలలో సభ్యులుగా కూడ వారు సేవలు అందించిరి. అక్టోబర్ 1988 నుండి సెప్టెంబర్ 1991 వరకు నాజిర్ ఉమూరె ఆమ్మ గా సేవలందించిరి. ఆగస్టు 1992 నుండి మే 2003 వరకు నాజిర్ ఉమూరె ఖార్జగా సేవలందించిరి. నేను ఖలీఫా అయిన తరువాత నేను వారిని నాజిర్ ఆలా, అమీర్ మఖామి రబ్వాగా నియమించితిని. వారు ఈ బాధ్యతను కూడ ఎంతో ఆదర్శనీయముగా నిర్వహించిరి. మజ్లిస్ ఇఫ్తాలో కూడ సభ్యులుగా యుండిరి. 12,13 సం॥లు ఖజా బోర్డులో కూడ సభ్యులుగా వుండిరి. 1973లో హజ్ చేసే అనుగ్రహము కూడ అల్లాహ్ తఆలా వారికి నొసంగెను.

26 డిసెంబర్ 1955 తేదీన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు వారి నికాహ్ చదివించిరి. ఆ సమయంలో సుమారు ఐదు, ఆరు నికాహ్‌లను చదువించిరి, అందులో వీరి నికాహ్ ప్రకటన సమయంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు ఖుత్బాలో ఇట్లనిరి. మా కుటుంబము నుండి ఈ అబ్బాయి కూడ జీవితమును సమర్పించెను. ఈ బాలునికి ఉన్నత చదువు చదివించే అనుగ్రహము మిర్జా అజీజ్ అహ్మద్ గారికి కలిగెను. వారి ఈ బాలుడు ఎమ్.ఏ.లో ఆంగ్లము చదువుచున్నాడు. ప్రస్తుతానికి ఎమ్.ఏ ఉత్తీర్ణులు కాలేదు. (అనగా ఎమ్. ఏ పూర్తి చేయలేదు) ఆంగ్లములో ఎమ్.ఏ. పరీక్షలు వ్రాయుచున్నాడు. ఆంగ్లములో మంచి ప్రతిభావంతుడని చెప్పుకుంటున్నారు. తరువాత కాలెజ్‌లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించవలెనని నా ఆలోచన. మరల ఇతరులతో పాటు వీరిని ఉద్దేశిస్తూ అనువాదమునకు కూడ వారు ఉపయోగపడవచ్చును అని ఆశాభావం వ్యక్తపర్చిరి.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 3, పుట 622-625, జుమ ప్రసంగము 26, డిసెంబర్ 1955)

అల్లాహ్ తఆలా వారికి ఆరుగురు కుమారులు ప్రసాదించెను. వారి నలుగురు కుమారులు జీవిత సమర్పితులు. ఇద్దరు వైద్యులు. ఒకరు విద్యా విభాగములో నాయిబ్ నాజిర్‌గా వున్నారు. వారు పి.హెచ్.డి. చేశారు. మరొకరు ముషీరె ఖానూనీ కార్యాలయములో అసిస్టెంట్‌గా వున్నారు. వారు లా చదివిరి. ఉపశాఖలలో విభిన్న హోదాలలో సేవలందించు అనుగ్రహము వీరు పొందిరి. 2000 సం॥ నుండి 2003 వరకు సదర్ అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌గా సేవ చేసిరి.

వారి కుమారుడు డా॥ మిర్జా సుల్తాన్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని పట్ల వారికి చాలా అభిమానం ఉండేది. కొన్ని సం॥ల క్రితం వారికి విపరీతమైె గుండె నొప్పి వచ్చింది. వాస్తవానికి చాలా కాలం నుండే ఈ నొప్పి ఉన్నప్పటికి నెమ్మది నెమ్మదిగా ఈ నొప్పి పెరుగుచూ తీవ్రమైనది. ఈ ఘటన వారు ఒకాడా అనే ప్రాంత పర్యటనకు వెళ్ళినప్పుడు ఎదురైనది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే వారి కుమారులు ఒకరు అక్కడి కి వెళ్లి వారిని తీసుకవచ్చిరి. డా॥ నూరీ గారు అటు వైపు వెళుచుండగా దారిలో వారు ఎదురైనారు. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారిట్లనిరి. నేను రబ్వా చేరాలని, హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు పాదములలో ప్రాణము పోవలెను దారి పొడుగున దుఆలు చేసితిని. అనగా ఆ పట్టణమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు స్థిరపర్చెను, అక్కడే వారు సమాధి చేయబడిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హుతో గల ప్రేమను తెలుపు సంఘట ఇది. మరల వారి కుమారుడిట్లు వ్రాసిరి. వీరు అనారోగ్యానికి గురైనప్పుడు ఒక రోజు రాత్రి ఆందోళన చెందుచు లేచి కూర్చొని ఇట్లనిరి. ఇప్పుడే నేను ఒక సుదీర్ఘ స్వప్నము చూచితిని. కొందరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హును నిందించుచున్నారు. కాని ఎవరు కూడ అందుకు సమాధానమివ్వడం లేదు. ప్రజలు సమాధానమెందుకు ఇవ్వడం లేదని వారు (ర) ఆందోళన చెందుచుండిరి. ఈ ఆందోళన వల్లనే వారికి నిద్ర కూడ పట్ట లేదు. వ్యతిరేకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హును ఎక్కువ ద్వేషించే వారు. అది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే ఎక్కువ

స్థాయిలో వారిని ద్వేషించేవారని వారు పదే పదే తెలుపేవారు. ఎందుకనగా వ్యతిరేకులు ఆలోచనల ప్రకారం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హుయే జమాఅత్‌కు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి, దానిని పటిష్టము చేసిరి. ఒక విధముగా వ్యతిరేకుల ఈ ఆలోచన సరైనదే, ఇందులో ఎలాంటి సందేహము లేదు. ఒకవేళ వారు (ర) ఈ వ్యవస్థను ఏర్పాటు చేయకున్నట్లయితే ఈ జమాఅత్ ఎప్పుడో అంతరించి పోయేదని వ్యతిరేకుల ఆలోచన. వాస్తవానికి ఇది అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన జమాఅత్. ఇది కొనసాగుతూనే ఉంటుంది. ఇలా జరగవలసిందే. ఇలాంటి పటిష్టమైన, స్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేసి జమాఅత్‌కు ఇచ్చినందుకు వ్యతిరేకులలో అనేకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హును దూషించేవారు.

నేను ముందుగా తెల్పినట్లు 1974వ సంవత్సరం ఏర్పాటు చేసిన బృంధంలో వీరు కూడ ఒక సభ్యులు. వీరికి సేవలందించు భాగ్యము లభించింది. అందుకోసం వారు ఖిలాఫత్ భవనంలోనే చాలా రోజులు బస చేసిరి. ఆ తరువాత కొన్ని రోజులకు అనగా సుమారు 45 రోజుల తరువాత లేదా 2 నెలల తరువాత ప్రతి వారం రోజుల తరువాత ఒకటి రెండు గంటలు ఇంటికి వెళ్ళి వచ్చేందుకు అనుమతి లభించేది. వారి పిల్లలు కూడ వారిని వారి వద్దకే వచ్చి కలసి వెళ్ళేవారు. ఆ కాలపు పరిస్థితులను గూర్చి వారిట్లు తెలిపేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారు చాలా రాత్రులు నిద్రించకుండా ఉండేవారు, కొద్ది సేపు కూర్చొనే విశ్రాంతి పొందడంను నేను చూశాను. రాత్రింభవళ్ళు జమాఅత్ పనులలో లేదా దుఆలలో గడుపేవారు. వారి (ర) వద్ద డ్యూటిలు చేస్తున్న సిబ్బంధి కూడ వెంటనే మేల్కొనేవారు.

వారి కుమారుడిట్లు వ్రాసిరి. 1984 కఠినమైన కాలములో వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు టీమ్‌లో చేర్చుకోబడిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె (ర) కాలంలో ఏర్పడిన సంక్లిష్ట సమయములో వీరు ఆందోళనకు గురి కాకుండా ఎంతో ప్రశాంతముగా అందుకు తగిన విధముగా కార్యకలాపాలను నిర్వహిస్తుండేవారని తెల్పినట్లు వ్రాసిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ వలస వెళ్ళేటప్పుడు రబ్వా నుండి కరాచి వరకు వెళ్ళిన బృందములో వీరు కూడ వుండిరి. అదే విధముగా అనారోగ్యముతో ఉన్నా కూడ 2010 సం॥లో 28 మేన లాహోర్‌లో సంభవించిన సంఘటన సమయంలో వారు ఆ కిష్ట పరిస్థితులలో ఎంతో సాహసోపేతముగా సమస్యలన్నింటిని పరిష్కరించిరి. మండుచున్న నిండు ఎండా కాలములో కూడ అమరుల ప్రతి ఒక్కరి జనాజా నమాజ్‌ను స్వయముగా చదివించి, సమాధి చేయుటకు వెళ్ళేవారు. అంతేగాకా వారు ప్రతి ఒక్కరి స్థాయిని, అంతస్థులను బాగుగా గుర్తించేవారు. వారి కుమారులు మిర్జా అదీల్ అహ్మద్ ఇట్లు వ్రాసిరి. స్థానిక రబ్వా నివేదిక మేము పంపినప్పుడు ఒక్కోసారి అజాగ్రత్త వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుతో కేవలం (స్వాద్) అని వ్రాసి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరుతో అలైహిస్సలాం పూర్తిగా వ్రాసేవారము. అప్పుడు వారిట్లు సూచించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుతో సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ పూర్తిగా వ్రాయవలెనని సూచిస్తూ, వారి స్థాయిని దృష్టిలో పెట్టుకోవాలి. నమాజ్‌ల పట్ల చాలా శ్రద్ధ చూపేవారు. చాలా తప్పనిసరి స్థితిలోనే నమాజ్‌లను కలిపి చేదివేవారు. తుది అనారోగ్యములో వారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడ కొన్ని నమాజ్‌లు తప్ప మిగతా వాటన్నింటిని సమయాను కూలముగా చదివినారు.

వీరు తుది శ్వాస వరకు నాజిరె ఆలా గా బాధ్యతలు చేపట్టిరి. ఇది చాలా పెద్ద బాధ్యత. అక్కడి స్థానిక సమస్యలను, జమాఅత్ పై గల వాజ్యముల గురించి చాలా కలత చెందేవారు. ఫలానా ఫలానా వాజ్యముల తదుపరి తేదీ ఏమిటి ?, వాజ్యము ఏ స్థితిలో ఉన్నది? అని ఆసుపత్రిలో కూడ పదే పదే అడిగి తెలుసుకునేవారు. ప్రజలు తమ ఆనందము, వివాహ వేడుకలకు నాజిర్ ఆలా, అమీర్ మఖామి స్థాయిలో వారిని ఆహ్వానించినప్పుడు వర్తమాన ఖలీఫా ప్రతినిధిగా ఇప్పుడిది నా బాధ్యత అని తప్పక వెళ్లేవారు. అదే విధముగా దుఃఖకర, మరణ సందర్భములలో కూడ వారిని పరామర్శించుటకు తప్పకుండా వెళ్ళేవారు. అవసరమున్న వారిని, రోగులను పలకించుటకు వెళ్ళేవారు. అనారోగ్యముతో బాధ పడుచున్నను నిర్ణీత సమయములో కార్యాలయానికి విచ్చేసి, పూర్తి సమయం పని చేయుట వారి ప్రత్యేక లక్షణము. వారు అనారోగ్యముగా ఉన్న సమయంలో ఒకసారి కార్యాలయమునకు వచ్చినప్పుడు ఇతరులు కనిపించనందున "నేను సమయాను కూలముగా వచ్చినప్పుడు మీరు రావడంలో గల అభ్యంతరం ఏమిటి?" అని ఒక సర్కులర్‌ను జారి చేసిరి. ఉపశాఖల మరియు వ్యవస్థ పటిష్టత కోసం ఎక్కడైతే కఠినత్వమును ప్రదర్శించవలెనో అక్కడ వారు తప్పకుండా కఠిన వైఖరిని ప్రదర్శించేవారు, కాని అది కూడ ప్రేమతో అవగాహణ కల్పిస్తూ. అదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో పరమ పదించినప్పుడు వారి జనాజ నమాజ్ చదువించే భాగ్యమును కూడ వీరు పొందిరి. ఎందుకనగా వారు అంజ్‌మన్ ప్రతినిధిగా ఉండిరి. ఆ సమయంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ అలైహి కూడ అక్కడే ఉండిరి. వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్‌ను నమాజ్ చదివించండి అని కోరగా, అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ అలా కాదు, మీరు అంజ్‌మనం ప్రతినిధి హోదాలో ఉన్నారు కావున మీరే చదువించండి అని సూచించిరి. అదే విధముగా వీరికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహుకు స్నానము చేయించే సత్కారము కూడ లభించింది.

గౌ॥ మిర్జా గులాం అహ్మద్ గారిట్లు వ్రాసిరి: 1974వ సంవత్సరములో ఎదురైన క్లిష్ట పరిస్థితులలో వీరు వరసగా రెండు మూడు నెలల వరకు హుజూర్ గారితోనే ఉండేవారు. ఆ తరువాత పరిస్థితులు కొంచం మేరుగు పడ్డాక హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు వీరిని ఇంటికి వెళ్ళేందుకు అనుమతి నిచ్చిరి. కాని కొన్ని అత్యవసర బాధ్యతల వలన ప్రతిరోజు ఉదయం వీరికి నివేధిక సమర్పించవలసి వచ్చేది. ప్రతిరోజు వీరు ఆదేశాలు తీసుకవెళ్ళి, మరుసటి రోజు ఉదయం వేళ వాటిపై ఎంతవరకు ఆచరణ జరిగింది అనే విషయంపై నివేధిక ఇచ్చెవారు. మరల మిర్జా గులాం అహ్మద్ గారు ఇట్లు వ్రాసిరి: హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు గారు పరమపదించిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహిమహుల్లాహ్ ఎన్నిక జరిగిన రెండవ రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అలైసల్లాహు వంగరం ఎక్కడో మారిపోయింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహిమహుల్లాహ్‌కు ఈ విషయం ఎంతగానో కలచి వేసింది. వెంటనే వారు (ర) మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారిని పిలిపించి, వీరు నాపట్ల చాలా వినమ్రత చూపువారు, ఖలీఫాలందరి పట్ల వినమ్రత చూపువారు. అందుకే వీరికి ఈ బాధ్యతను అప్పజెప్పుచున్నాని తెల్పుచూ, ఈ విధముగా ఎక్కడో ఉండిపోయిందని జరిగిన వృత్తాంతం వినిపించి, వెతికి పెట్టమనిరి. అల్లాహ్ తాలా కృప వలన ఆ వంగరం చివరికి దొరికింది.

గత సం॥ వారి సతీమణి కూడ మృతి చెందిరి. అనంతరం వీరు కూడ చాలా అనారోగ్యానికి గురైరి. గుండె నొప్పి అంతకు ముందు నుండే వుండెను. జల్సాకు రాగలరని నేను చెప్పగా వారు ప్రయాణం చేయలేమోనని ముందుగా భావించిరి. కాని ఏదో విధముగా వచ్చిరి. ఇక్కడికి వచ్చిన తరువాత వారి ఆరోగ్యము కుదుటపడెను, ఎంతో ఆనందముగా ఉండిరి. ప్రతి రోజు రాత్రి నాతో భేటి అగుటకు వచ్చేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కనిష్ట పుత్రిక అయిన హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ గారి కుమార్తె గౌ॥ ఫౌజియా షమీమ్ సదర్ లజ్న

లాహోర్ ఇట్లు వ్రాసిరి. నాజిరె ఆలా బాధ్యతలు చేపట్టిన తరువాత వారి విశిష్టతలు స్పష్టముగా బహిర్గతమైనవి. ఎంతో వినయము గల ధార్మిక సేవకులు. పనుల వలన నేను చాలా సార్లు వారికి ఫోన్ చేశాను. ఏదేని మీటింగ్‌లో యున్నచో తరువాత తిరిగి ఫోన్ చేసేవారు. కొన్ని సార్లు మర్యమ్ షాది ఫండ్ దరఖాస్తులు నా వద్దకు వచ్చినప్పుడు తక్షణ అవసరము ఏర్పడి అకస్మాత్తుగా నా దగ్గర డబ్బులు లేనిచో, ఈ విధముగా అనివార్య పరిస్థితి ఏర్పడినదని ఫోన్ చేసి చెప్పినచో, సరే అమీర్ గారితో తీసుకోండి లేదా తమ వద్ద ఉన్నచో చెల్లించండి నేను నగదు పంపిస్తానని బదులిచ్చే వారు. ఇలా చాలా సార్లు జరిగినది. ఎంతో సానుభూతి పరులు. నేను వారి లాంటి సానుభూతి పరులను ఎవరిని చూడలేదు. ఒకసారి మాగ్రామములో ఒక యువతికి ఒక కఠిన సమస్య ఎదురైనది. ఆ యువతి చేయి దాటి వెళ్ళుచుండెను. ఎంత బుజ్జగించిన కూడ వినకుండెను. ఈ సమస్యను నేను వారికి విన్న వించితిని. వారు ఎంతో ఓర్పుతో చాకచక్యముగా ఆ సమస్యను పరిష్కరించిరి. సాధారణ రోజులలో కూడా అనగా జల్సా కాకుండా ఇతర రోజులలో వారు ఖాదియాన్‌ను సందర్శించుటకు వెళ్ళేవారు. నేను ఈ యువతి కోసం బైతుల్ దుఆలో ప్రత్యేకముగా దుఆ చేశానని వారొక సందర్భములో నాకు తెలిపిరి. చివరికి ఆ యువతి దారిలోకి వచ్చింది, ఆ తరువాత వివాహం కూడ జరిపించడం జరిగింది. ఆ యువతి వివాహంలో ఎంతో అందమైన ఆభరణమును బహుమానముగా పంపిరి. ఆ తరువాత కూడ ఆ యువతిని గూర్చి అడిగి తెలుసుకునే వారు. ఎంతో దయాగుణం కలవారు. నేను వారిని సలహా కోరిన ప్రతిసారి ఎంతో ఉత్తమమైన సలహా ఇచ్చెవారు. దుఆలు అధికముగా చేసేవారు. ఇంతటి మహా వ్యక్తి ఇక మరెక్కడ లభించును. మనస్సు బాధతో నిండి ఉన్నది. అల్లాహ్ వర్తమాన ఖలీఫాకు వీరి స్థానంలో మరొకరిని ప్రసాదించు గాకా!. వంశంలో కూడ వారి స్థాయిని, గౌరవాన్ని నిలబెట్టు వారిని ప్రసాధించుగాకా!.

చౌధ్రి హమీదుల్లాహ్ వకీలె ఆలా తహ్‌రీకె జదీద్ వారి గురించి ఇట్లు వ్రాసిరి. 1954 సం॥లో తాలీముల్ ఇస్లాం కళాశాల లాహోర్ నుండి రబ్వా మారినప్పుడు ఆంగ్లము బోధించే అహ్మదియేతర బోధకుడు లాహోర్‌లోనే ఉండెను, వారు రబ్వా రాలేదు. అప్పుడు 1956 సం॥లో గౌ॥ మియాం ఖుర్షీద్ అహ్మద్ గారే ఆంగ్ల విభాగమును మరల ప్రారంభించిరి. వారు ఆంగ్లములో మంచి నిపుణులు. వారి హయాంలో ఆంగ్ల ప్రమాణము చాలా మెరుగుపడినట్లు మాకు గుర్తున్నది. మరల వారిట్లు వ్రాసిరి: మియాం ఖుర్షీద్ అహ్మద్ గారు మృదు స్వభావం, అధిక క్షమాగుణం గలవారు. పేదలకు స్వయముగా, జమాఅత్ పరముగా ఎంతో చేయుత నిచ్చేవారు. కళాశాలలో చదువుకుంటున్న సమయంలో జల్సా సాలాన, ఖుద్దాముల్ అహ్మదియ్య, అన్సారుల్లాహ్, జల్సా సాలాన ఖాదియాన్ వంటి నిర్వాహణలో పూర్తిగా నాకు సహకారం అందించేవారు. ప్రజల సు:ఖ దు:ఖాలలో తప్పకుండా పాల్గొనేవారు. వివాహ వేడుకలలో , సంతాప కార్యక్రమాలలో కూడ పాల్గొనేవారు. జల్సా సాలాన కార్యకర్తలలో ఒకరు మృతి చెందిన విషయం వెంటనే మియాం సాహెబ్ గారికి తెలియజేయక పోవడం వలన వారు చాలా బాధను వ్యక్త పర్చిరి. నజారత్ ఉలియాలో సేవలందించుచున్న తుఫైల్ అను ఒక సేవకుడు ఇలా వ్రాసిరి. ఎన్నో విశిష్ట లక్షణాలు గలవారు. వాటిని వ్యక్తపర్చడం అసాధ్యం. వారు ఎంతో కరుణామయులు, అభిమానం గలవారు, కలిసి మెలసి ఉండేవారు, మృదు స్వభావం గలవారు. దుఃఖాలలో, కష్టాలలో ఉన్నవారికి ఎంతో సహాయంను అందించేవారు. సాధారణమైన జీవితం జీవిస్తున్నప్పటికి ఎంతో హుందాగా వ్యవహరించేవారు. అందరి అభిమానం చురగొన్నవారు. సుమారు 10 సంవత్సరాలుగా వారి నీడన సేవచేయు భాగ్యమును పొందినాను. ఏనాడు కూడ వారు ఏ విషయంలోనైన నన్ను కోపగించుకోవడం గాని, మందలించినట్లు గాని నాకు తెలియదు. ఒకవేళ ఏదైన పొరపాటు జరిగిన కూడ వారు ఎంతో నెమ్మదిగా, ప్రేమతో, ఆప్యాయతతో చక్కదిద్దేవారు.

నజారత్ ఉల్యాలో సేవలందించుచున్న మురబ్బి ఖ్వాజా ముజఫర్ గారిట్లు వ్రాసిరి. చాలా సుదీర్ఘ కాలము కొనసాగిన వ్యాధిని వారెంతో ఓర్పు, సహనముతో ఎదుర్కొనిరి. నాకు వారి సమక్షంలో చాలా కాలం పని చేయు భాగ్యము లభించింది. వారెంతో సహాయకారి, తండ్రిని మించి మేలు కోరేవారు, ప్రజా సేవలో అతి ఉన్నత స్థాయికి చేరియుండిరి. నా అనుభవము ప్రకారం వారు చాలా సార్లు అవసరమున్న స్త్రీ పురుషులలో ఎవరైనా వచ్చి వారిని కలిసినప్పుడు వారు కిరాణ సామాగ్రి, మంచము, టి.వి. పరుపు లేదా ఆర్థిక సహాయము అందించడంను నేను అనేక సార్లు చూసాను. కాని కొన్ని సార్లు అవసరమున్న వ్యక్తి వెళ్ళిపోయిన తరువాత వారింటికి వెళ్ళి సమాచారము సేకరించి నాకు తెలుపమని కూడ అనేవారు. మురబ్బి గారిట్లు తెలిపిరి. మరుసటి రోజు నేను నివేదిక ఇవ్వగా వారికి అధిక అవసరమున్నట్లు నేను భావించాను. కాని వారి అవసరము మేరకు సహాయము చేయబడలేదని నా మనసు నాకు తెలుపుచుండెనని తెలుపేవారు. అనగా కేవలం ఆమోదించడమే గాకా, వారికి సరైన రీతిలో సహాయము అందించడం కొరకు వారు అర్హులా? కాదా? అని తమ వంతుగా కూడ సమాచారము సేకరించేవారు. ఎంతో ఉపకారి, సహనశీలురు, చిరునవ్వు గల ముఖము, చూచిచూడనట్లు క్షమించేవారు, ఫిర్యాదు దారుని లేదా ఒకరి కోరికను పూర్తి చేయలేనప్పుడు ఎంతో ఆప్యాయతతో నచ్చచెప్పేవారు. చాలా సమయము వరకు ఓర్పుతో ఇతరుల మాటలు వినేవారు. ఇటువంటి సహనము జమాఅత్‌లోని ప్రతి హోదా దారునికి ఉండవలెను. సహనముతో ప్రజల మాటలు విన్నచో అక్కడే అనేక సమస్యలు లేదా ఫిర్యాదులు సమసిపోవును. మరల మురబ్బిగారు ఇలా వ్రాసిరి: ఒకసారి ఒక వ్యక్తి కార్యలయమునకు వచ్చి నిలబడియే తన అర్జిని సమర్పించెను. ఆ తరువాత తొందరపాటు ప్రదర్శిస్తూ కోపంతో తను సమర్పించిన అర్జిని చింపివేసి అక్కడి నుండి వెళ్ళిపోయెను. ఈ ఘటనపై మియాం సాహెబ్ గారు మౌనం వహించిరి. బహుశా ఆ వ్యక్తి కోసం దుఆ చేయసాగిరి. మరల మురబ్బిగారు ఇట్లనిరి: నేను అక్కడే ఉన్నాను. ఆ వ్యక్తి ఈ చర్య నన్ను ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసింది. అతని అమర్యాద చర్యపై స్పందించాలనుకున్నాను. కాని మియాం సాహెబ్ గారు ఏం పర్వాలేదు, వదిలియుమని, అతనిని ఏమి అనకూడదని నన్ను అడ్డుకొనిరి. ప్రతి ఒక్కరికి ఒక్కొక విధానం ఉంటుంది. మరల ఇట్లనిరి: వారి సహనం, ఓర్పు, వారి

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

గాంభీర్యంను చూసినచో ఆశ్చర్యము వేయును. బలహీన స్థితిలో కూడ అనగా అనారోగ్యం కారణముగా బలహీనులైనారు. వారు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించిరి. ఇంకా వారి జ్ఞాపక శక్తి కూడ ఎంతో ప్రశంసించదగ్గది. విశ్లేషనాత్మకంగా ఆలోచించేవారు. వందలాది లేఖలు, నివేదికలు ప్రతి రోజు చదివేవారు. ఒక సమస్య కొన్ని నెలల క్రితం జరిగి అది ఫైల్‌లో పెట్టిబడినప్పుడు కొన్ని నెలల తరువాత దరఖాస్తుదారుడు దుఆ లేదా మరిన్ని చర్యల కొరకు అడిగినప్పుడు సేవకులు కంప్యూటర్‌లో అన్వేషించేవారు. కాని ఏమి జరిగినదో లేదా ఏమి చెప్పబడెనో, ఎన్ని కాగితములు యుండెనో, ఎక్కడుండవచ్చునో వారికి గుర్తుండేది. ఇలా చాలా సార్లు జరిగినది. తమ కార్యాలయములో ఫైళ్లు ఎక్కడ ఎట్లున్నవో వారికి గుర్తుండేది. కార్యలయమునకు చెందిన ఏ ఫైల్ ఎక్కడ ఉన్నది అనే విషయం కూడ వారికి బాగా తెలుసు. ఇలా ఎన్నో అర్జిల విషయంలో జరగడంను వేము చూశాము. ఒక రకముగా తెలుపదలచినచో వారి కార్యలయపు వ్యవహారాలపై వారికి పట్టు ఉండేది.

నాజిం ఖజా రాషిద్ జావేద్ గారిట్లు వ్రాసిరి: ఒకసారి ఒక సమస్య ఎదురయ్యేను. ఆ సమస్యలో భర్త అన్ని విధాలుగా సంధి చేసుకొనుటకు సిద్ధం కాగా, సుమారుగా సమస్యలన్ని ఒక కొల్కికి రావడం జరిగింది. కాని భార్య మాత్రం తన వద్ద తీసుకున్న నగదును తిరిగి ఇచ్చివేయాలని డిమాండ్ చేయడం మొదలు పెట్టింది. అందుకు భర్త ఆర్థిక స్థితిని చూసినచో అందుకు అనుకూలించడం లేదు. మరల నాజిం గారిట్లు వ్రాసిరి: ఈ విషయంలో మియాం సాహెబ్ గారి వద్దకు వెళ్ళి కొంత మీరు చెల్లించండి. కొంత నేను ఎక్కడినుండైన ఏర్పాటు చేసి చెల్లించెదనని తెలిపాను. ఆ తరువాత నేను వారితో మీరు పెద్దవారు కావున మీరే మొత్తం చెల్లించినచో భాగుండునని విన్నవించుకొనగా, వారు చిరునవ్వు చిందిస్తూ, ఒకవేళ ఈ విధముగా ఆ సమస్యకు పరిష్కారం లభిస్తున్నచో ఈ విషయాన్ని వ్రాత పూర్వకముగా పంపించమని కోరిరి. కావున వారు ఆ నగదును చెల్లించగా, ఆ సమస్య కొన్ని క్షణాలలోనే పరిష్కరించబడింది. అదే విధముగా ఫజలే ఉమర్ ఫౌండేషన్ మురబ్బి రబ్బాని గారిట్లు వ్రాసిరి. మా సోదరిమణులు ఒకసారి రబ్వాకు వచ్చిరి. వారికి చర్మ వ్యాధి ఉండెను. వారు పరిశుభ్రత దృష్ట్యా నూతనముగా నిర్మించబడిన దారుజ్జియాఫత్‌లో బస చేయుటకు అనుమతిని కోరిరి. కొన్ని నిబంధనల కారణముగా మీకు కేవలం నాజిర్ ఆలా గారి ఆదేశం మేరకే అనుమతి లభిస్తుందని తెలియపర్చిరి. మరల వారిట్లు తెల్పిరి: నేను ఎంతో భయంతో జమాఅత్‌లోనే అత్యుత్తమ హోదాలో ఉన్నటువంటి దయా స్వభావం గల ఆ మహా వ్యక్తిని మేము ఎలా కలుసుకోగలము?. మాకు సమయంను కేటాయించగలరా? లేదా? అని ఆలోచిస్తూ, వారి వద్దకు చేరుకుంటిమి. వారు మమ్ము కార్యలయములోకి ఆహ్వానించి దయమయుడైన తండ్రి తన కుమార్తెలను చూసుకున్నట్లుగా మా సమస్యలను పరిష్కరించి మా బాధను దూరం చేయుటకు మాకు అచట బస చేయుటకు అనుమతి నిచ్చిరి. ఫలితముగా జమాఅత్ వ్యవస్థపై మాకు నమ్మకం కుదరటంతో పాటుమా విశ్వాసం కూడ పటిష్టమైనది.

అమీర్ జిల్లా ఖోషాబ్ మునవ్వర్ మజూక గారిట్లు వ్రాసిరి. వారు ఒక గొప్ప నిర్వాహకులు, ఎంతో ఉదార స్వభావం గలవారు, ప్రజల శ్రేయస్సు కోరువారు. అతి సాధారణ విషయాలలో కూడ చాలా శ్రద్ధను కనబర్చుతు వాటిని నిర్వర్తించేవారు. పేదలకు చేయుతనిస్తూ, అతి సూక్ష్మ దృష్టితో బాధ్యతలను నెరవేర్చేవారు. వారి గొప్ప వ్యక్తిత్వము గురించి నా మదిలో చెరగని ముద్రగా మారిన ఒక చిన్న సంఘటన తెలుపుతాను. సుమారు 2015 సం॥ ఆరంభములో నేను నా కార్యాలయములో కూర్చొని యుంటిని. జిల్లా ఖోషాబ్‌కు చెందిన ఇద్దరు బీద స్త్రీలు నా వద్దకు వచ్చి ఆర్థిక సహాయము గురించి గల మా దరఖాస్తు మీద అమీర్ జిల్లా సిఫారసు, సంతకము తీసుకొని రాగలరని మమ్ములను నాజిర్ ఆలా గారు మీ వద్దకు పంపినారని అనిరి. నేను ఆ స్త్రీలతో వారి విషయము విని, అన్ని విషయములు తెలుసుకున్నప్పుడు కేంద్రమునకు పంపే బదులు మేమే జిల్లా స్థాయిలో వారికి సహాయము చేయాలని నేను నిర్ణయించుకొంటిమి. కనుక నేను వారిద్దరిని మా జిల్లా సెక్రటరి ఉమూరె ఆమా గారి వద్దకు పంపగా వారికి తగిన సహాయము చేయబడెను. కాని మరుసటి రోజు నేను నా కార్యాలయములో కూర్చొని యుండగా మియాం సాహెబ్ నేరుగా నాకు ఫోన్ చేసి ఇట్లనిరి. ఇద్దరు బీద స్త్రీలను మీ సిఫారసు, సంతకము కొరకు నేను నిన్న మీ దగ్గరికి పంపితిని. కాని సహాయము తీసుకొనుటకు వారు నేడు తిరిగి నా వద్దకు రాలేదు. మీరు వారిని ఒట్టి చేతులతో పంపించారోమోనని నాకు ఆందోళన గలదు. వెంటనే సిఫారసు చేసి నా వద్దకు పంపండి, తద్వారా సరైన సమయములో వారికి సహాయము అందించవచ్చునని ఆదేశించిరి. అందుకు మేము జిల్లా స్థాయిలోనే వారికి సహాయము చేసినందున వారు మీ దగ్గరికి రాలేదని నేను వారికి తెలిపితిని. అమీర్ గారిట్లు తెలిపిరి. బీదలకు, ప్రజలకు వారెంతగా సేవలందించేవారో, చిన్న చిన్న విషయములలో ఎలా జాగ్రత్త పడేవారో ఈ చిన్న సంఘటనతో నాకు అవగతమైనది. వారి గొప్ప వ్యక్తిత్వమును తెలుపు ఇదొక చిన్న సంఘటన.

ఎలా పని చేయాలి అనే ఈ భావన ప్రతి హోదా దారునిలో కలుగవలెను. పని కొరకు పంపించడం మాత్రమే సరిపోదు. దరఖాస్తు ఇచ్చినప్పుడు దరఖాస్తుదారుడు స్వయముగా ఫోలోఅప్ చేయుటకు ప్రయత్నించును. కాని హోదా దారులు కూడ ఆ పని పూర్తి అయ్యేంత వరకు లేదా సమస్యలు పరిష్కరించబడేంత వరకు గుర్తుంచుకొని సమస్యను పరిష్కరించవలెను, నేను ముందు తెలిపినట్లు ఈ అలవాటు మన హోదా దారులలో ఏర్పడినచో అనేక సమస్యలు సమసిపోవును.

హాఫిజ్ మజ్‌హార్ అహ్మద్ సాబ్ గారిట్లు వ్రాసిరి: హజ్రత్ మియాం సాహెబ్ గారు ఖిలాఫత్ పట్ల చూపిన అభిమానమునకు, విధేయతకు నిదర్శనముగా నిలుస్తూ జీవితపు చివరి క్షణాల వరకు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నెరవేర్చుటలో ఎలాంటి చిన్నపాటి అంశంను కూడ విస్మరించలేదని, దేవుని హక్కులను, అతని దాసుని హక్కులను నెరవేర్చుటలో తమ జీవితం మొత్తమును ఖర్చు చేశారని నేను సాక్ష్యమివ్వగలను. వారి వద్ద జమాఅత్ యొక్క అత్యుత్తమ పదవి ఉన్నప్పటికి ఎంతో న్యాయబద్ధత, ఉత్తమ సుగుణాల కలయికతో నిబంధనలను పర్యవేక్షించేవారు.

మరల హాఫిజ్ గారిట్లు వ్రాసిరి: సామూహిక నమాజ్ సల్పుటలో వారొక ఆదర్శనీయమైన ఉదాహరణ. వారు సదర్ మజ్లిస్ అన్సారుల్లాగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రతి సమావేశంలో సామూహిక నమాజ్‌ల







ప్రాముఖ్యతపై, నమాజ్‌లను నెలకొల్పడంపై పదే పదే శ్రద్ధను చూపేవారు. అంతేగాకా స్వయముగా వారే తమను గూర్చి ఇలా అనుకునేవారు, వీరెంటి ఒకే విషయాన్ని పదే పదే వల్లిస్తున్నారని మీరు నా గురించి ఆలోచించవచ్చు, కాని ఈ విషయంలో సత్ఫలితములు రానంత వరకు మీకు శ్రద్ధ కల్పించడం నా బాధ్యత. కొందరు పదవి దారులు సామూహిక నమాజ్‌లను వదలడమే గాకుండా కొన్ని సందర్భాలలో ఏకంగా కొన్ని నమాజ్‌లను కూడ సల్పడం లేదనే విషయం నా దృష్టికి వచ్చింది. కావున జమాఅత్ పదవి దారులు కూడ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

వేసవికాలమైనను, చలికాలమైనను సమయానుకూలముగా కార్యాలయం రావడం వారి ఆనవాయితి. క్రమం తప్పకుండా సమయపాలన చేసేవారు, మాకు ఆదర్శవంతముగా నిలుచేవారు.

నజారత్ ఊల్యాలో క్లర్క్‌గా పనిచేస్తున్న ముహమ్మద్ అన్వర్ గారు ఇట్లు వ్రాసిరి: వారు చూపిన కరుణను, అనుగ్రహములను, ప్రేమాభిమానాలను మరచిపోవుట చాలా కష్టం. అధిక వయస్కులైనను, అనారోగ్యముగా ఉన్నను సమయానుకూలముగా కార్యాలయంనకు వచ్చేవారు, తమ కర్తవ్య నిర్వాహణలో లీనమయ్యేవారు. తమపై కూడ ధార్మిక సేవకే అధిక ప్రాధాన్యతనిచ్చేవారు. తమ మరణంనకు ముందు అనగా జనవరి 1వ తేది కార్యాలయం వచ్చిన సమయంలో వారికి శ్వాసకోశ వ్యాధి అధికమయ్యేను. శ్వాసతీసుకోవడంలో చాలా కష్టం ఎదురయ్యేను. కాని ఎంతో సమర్ధవంతముగా తమ బాధను కప్పిపుచ్చుకోవడం కోసం ప్రయత్నించేవారు. నాతో వారిట్లనిరి: ఈ రోజు నా ఆరోగ్యం సరిగా లేనందున నేను పూర్తి సమయం కార్యాలయంలో కూర్చోలేక పోవుచున్నాను, కావున త్వరగా ఇంటికి వెళ్ళదలిచాను. త్వరగా ఇంటికి వెళ్ళడమనగా నేను పనిచేయలేనని అర్థం కాదు. అందుకే క్లర్క్‌కు ఇలా సూచించిరి. సంతకం చేయవలసిన ఉత్తరాలఫైల్‌ను త్వరగా తీసుకరమ్ము. మరల ఈ సేవకుడు ఇలా తెల్పిరి. వారి ఆదేశాను సారం నేను ఉత్తరముల ఫైల్‌ను తీసుకవచ్చి సంతకం చేయించాను, ఆ తరువాత వసియ్యత్‌కు చెందిన మరి కొన్ని లేఖలపై సంతకం చేయిస్తూ, ఆరోగ్యం సరిగా లేదు కదా! మిగితా వాటిపై తరువాత సంతకం చేయించెదనని విన్నవించుకోగా, అందుకు వారు ఇట్లనిరి. మరేమి పర్వాలేదు, లేఖలన్నింటిపై సంతకాలు చేసెదనని అన్నింటిపై సంతకాలు చేసి, కొన్ని సూచనలు సలహాలు ఇస్తూ, ఇతర నాజిర్లను, అధికారులను కలసి వెళ్ళిపోయిరి. ఈ విధముగా వారు ధార్మిక సేవ ఎలా చేయాలో, ధార్మిక సేవ స్ఫూర్తిని ఎలా ఉండునో మాకు తెలియజేసారు.

మరొక మురబ్బి మలిక్ ముహమ్మద్ అఫ్జల్ గారు ఇలా వ్రాసిరి: తల వంచుకొని మస్జిద్‌లో కూర్చోవడం. శుభప్రదమైన రమజాన్ మాసంలోని అనుగ్రహాలను పొందడం కోసం అసర్ నమాజ్ తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పఠ్యాంశాలను వినడంలో లినమవడం. ఏ వ్యక్తి అయినా తన సమస్యలను బాధలను వారికి వినిపించినచో ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో వాటిని వినేవారు, వాటికి పరిష్కారం కూడ చూపేవారు. ఇలాంటి వాటిని రబ్వాలో ఉండే ప్రతి ఒక్కరు సందర్శించేవారు. మరల వారిట్లనిరి: జామిలో నేను చదువుకొంటున్న రోజులలో ఒకసారి పెద్ద సమస్య ఎదురయ్యింది. ఆ సమస్య నా పరిధిని దాటి పోయింది. చివరికి దుఆ ఒక్కటే మిగిలింది. ఆ సమయంలో నేను మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి కార్యాలయమునకు వెళ్ళగా, వారికి అనేక పనులు ఉన్నా కూడా వారు నన్ను తమ గదిలోకి ఆహ్వానించిరి, నేను కేవలం దుఆ లక్ష్యంతో వారికి నా సమస్యనంత వివరించగా, వారే స్వయముగా కొన్ని ప్రశ్నలడిగి వాస్తవమును గ్రహించిరి. నేను ఇంత సమయం తీసుకుంటానని వారి కార్యాలమునకు రావడానికి ముందు ఆలోచించలేదు. అయినా కూడా వారు ఎంతో అభిమానంను కురిపిస్తూ, నా కోసం చాలా సమయంను వెచ్చించిరి. ఆ తరువాత వారి కార్యాలయం నుండి బయటకు వచ్చినప్పుడు నా మనస్సు ఎంతో తేలికగా ఉన్నట్లు గ్రహించాను. అంతేగాకా మనస్సులో ఒక క్రొత్త వెలుగు వెలిగినట్లుగా వారి గదిలో నుండి బయటకు వచ్చాను. ఇతరులకు సంతృప్తి చేకూర్చడం ప్రతి పదవి దారుని బాధ్యత. సున్నితత్వంతో పాటు మానవ రూపంలో ఉన్న దేవదూతగా వారిని పోల్చవచ్చును. మరల వారిట్లు తెల్పిరి: నా మిత్రులు ఒకరు నాకు ఇలా తెల్పిరి. నేను యుక్త వయస్సులో ఉన్నప్పుడు మొదటిసారిగా మోటర్ సైకిల్ నేర్చుకోవడం ప్రారంభించాను. మియాఁ ఖుర్షీద్ అహ్మద్ గారి ఇంటి ప్రహారి గోడ అంచుకు డీకొన్నాను. ఆ సమయంలోనే తమ ప్రహారి గోడకు ఎదురుగా ఉన్న దారిలో నిలుచోని వారు పూల మొక్కలకు నీళ్ళు పోయుచుండిరి. నేను భయంతో, సిగ్గుతో తల దించుకొని ఉన్నాను. ఒకటి చిన్న వయస్సు, రెండవది వారి ముందే క్రింద పడిపోయాను. అన్నింటికి మించి నేను చేసింది తప్పు పని. ఇతరులైనచో తమ పూలతోటను చెడ గొట్టినందుకు తిట్టేవారు. కాని వారు ఎంతటి దయామయులనగా వెంటనే వారు వచ్చి నన్ను తమ ఒడిలోకి తీసుకొని నేను నిలబడుటకు సహకరించిరి. ఆ తరువాత ఎక్కడైన గాయాలు అయ్యాయా? మరెక్కడైన తగిలిందా? అని తెలుసు కోగలిగారు. ఆ తరువాత నీ జీవితం విలువ తెలుసుకో అని నాకు నచ్చజెప్పిరి.

మురబ్బీలతో మరియు జీవిత సమర్పితులతో చాలా అన్యోన్యముగా ప్రేమానురాగాలతో మేలుగేవారు. చాలా విజ్ఞానం ఉన్నకూడ వారు ఎంతో మృదువుగా, వినయముగా ఉండేవారు. అయినా కూడ తక్కువ అవగాహన ఉన్న వారి వలే వ్యవహరించెవారు. జామిఆ అహ్మదియ్యలో షాహిద్ డిగ్రి మొదటి సమ్మేళనం జరిగినప్పుడు నేను వారిని నా ప్రతినిధిగా నియమించి పంపినప్పుడు వారు ఆ సమ్మేళనంలో జామిఆ విద్యార్థులతో ఇట్లు ప్రసంగించిరి. నేను జీవితమంతయు నేను మురబ్బీలతో, ఉలమాల బోధనలను వినాలని ఆశిస్తాను. అలాంటిది నేను ఎలా మీ ముందు మాట్లాడగలను. ఆ తరువాత కొన్ని హితబోధనలు చేసిరి. ఆపై మరికొన్ని విషయాలను వారికి నచ్చజెప్పుతూ మరల ఇలా ప్రసంగించిరి. నేను మీకు తెలుపనదేమనగా అన్నింటికన్న అవసరమైనది, తప్పనిసరి అయినది, అధిక ప్రాముఖ్యత గల విషయమేమనగా, ఖలీఫతుల్ మసీహ్ ఉపదేశాలను క్షుణ్ణముగా వినాలి. వాటిని ఆలోచించాలి. సాధ్యమైనంతవరకు మేము, పదవిదారులు, మురబ్బీలుగా ప్రచార మైదానాలకు వెళ్ళుచున్న మీరు ఆచరించి చూపుటకు ప్రయత్నించాలి. మనమందరం ఆ ఉపదేశాలను తమ ప్రాణాల కన్న ఎక్కువగా చూసుకోవాలి. వాటిపై ఆచరించుటకు పూర్తిగా ప్రయత్నించాలి. ఇందుకు అనుగ్రహము కల్పించాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి.

మరల బిదూ ముల్లిహ్‌కి చెందిన మురబ్బీ మసూద్ గారిట్లు వ్రాసిరి: మియాఁ సాహేబ్ గారితో చాలా సార్లు కలుసుకునే అవకాశం లభించింది. ప్రతి కలయిక ప్రేమాభిమానాలతో నిండిన సముద్రం పోలి ఉండేది. వారు అందరి హృదయ మన్ననలను పొందువారు, అభిమానించేవారు, నిశ్చలమైన కరుణాతత్వం గలవారు. విధేయతకు నిండు రూపం లాంటి వారు. వారి

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

కార్యాలయములో వారిని కలుసుకొనుటకు వచ్చిన ప్రతి వ్యక్తిని కుర్చీలో నుండి లేచి ఎంతో సాధరముగా ఆహ్వానిస్తూ, వారితో కరచాలం చేసేవారు. చిన్న పిల్లలైనను. కలుసుటకు వచ్చిన వారి ప్రతి ఒక్కరి అభ్యర్థనలను ఎంతో శ్రద్ధతో ఆలకించేవారు. వారి మాటలు వింటూ, వారిలో కలసిపోయేవారు. అందుకే ప్రతి ఒక్కరు వారి వద్దకు వచ్చి వారి వారి పిర్యాధులు సమర్పించేవారు. ఈ విషయంను అనేకులు ఈ విధముగానే వ్రాసారు. వారి కార్యాలయములో పేదవారికి, ధనికులకు, పదవి దారులకు, సాధారణ అహ్మదీయులకు అందరికి ఒకే విధమైన మర్యాద లభించేది. ప్రతి ఒక్కరి అర్జిపై వారు ఎంత త్వరగా ప్రక్రియ ప్రారంభించేదరనగా వారందరు వారికి ప్రత్యేకమైన వారే అనిపించెదరు.

డాక్టర్ నూరి సాహెబ్ గారు ఇట్లు వ్రాసిరి: మియాం సాహెబ్ గారు ఇతరుల మనోభావాలకు, అవసరాలకు, ఆలోచనలకు ఇతరుల కన్న ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చేవారు. డాక్టర్ గారిట్లు తెల్పిరి: నాకు గుర్తున్న మరొక విషయమేమనగా, ఒకసారి ఒక రోగికి ఎంజోపిలాసిటి కోసం సగం తగ్గింపు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వారు ఈ విషయంపై నాజిరే ఆలాను సంప్రదించినప్పుడు వారు పూర్తిగా మినహాయింపు నిచ్చిరి. డాక్టర్ నూరి గారు మరల ఇట్లనిరి: అవసరం ఉన్న రోగులకు సహాయం అందించమని వర్తమాన ఖలీఫా నాకు సూచించడం జరిగిందని వారు నాతో ఒకసారి తెల్పిరి. అందుకే దానిని పాటించడం మా బాధ్యత. మరల వారిట్లు తెల్పిరి. వారు అనారోగ్యముతో ఆసుపత్రిలో ఉన్నప్పుడు. ఆసుపత్రిలో పనిచేసే నర్సులు, శిక్షణ పొందుచున్న నర్సులు వారిలో మహిళలు, పురుషులు గలరు. వారందరి కోసం నా కుమారుడి వద్ద నుండి డబ్బు తీసుకొని స్వెటర్ కొనుగోలు చేసి వారికి నా తరుపున బహుమానంగా పంచిపెట్టండి అని నాకు తెల్పిరి. ఇతరుల కృషిని అభినందించే వారు. మరల డాక్టర్ గారు ఇలా వ్రాసిరి, ఒక రోజు మియాం సాహెబ్ గారు ఒక లేఖలో నాకు ఇలా వ్రాసిరి. కొన్ని ఆలోచనలు, అభిప్రాయాలు ఎలా ఉండుననగా వాటిని ముఖము ముందర ప్రస్తావించడం సమంజసం కాదు. ఆసుపత్రి నుండి ఇంటికి వెళ్ళుచున్నప్పుడు మీ పట్ల నా పరిస్థితి కూడ ఇలాగే ఉంది. అల్లాహ్‌తాలా మీ అందరికి తగిన ప్రతిఫలమును అందించు గాకా!.

మరల ఇట్లు వ్రాసిరి: ఖిలాఫత్ పట్ల వీరికి అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవి. తాహిర్ హార్ట్ ఆసుపత్రితో ఒక ప్రత్యేక అనుబంధం ఉండేది. మరల డాక్టర్ గారిట్లు వ్రాసిరి: ఒకసారి వారు నాతో నూరి! తాహిర్ హార్ట్ ఖలీఫ గారి కుమారుడి లాంటింది. అల్లాహ్ తాలా వర్తమాన ఖలీఫా గారి ఆకాంక్షను నెరవేర్చు గాకా!. ఈ సంస్థ నిజముగా స్వస్థత చేకూర్చు సంస్థకు ఉదాహరణగా నిలుచుగాకా!, మరల వారు నూరి గారితో ఇట్లనిరి: వర్తమాన ఖలీఫాగారి కోరికలన్నింటిని అల్లాహ్ తాలా వారి పక్షంలో నెరవేర్చాలని నేను ప్రతిరోజు అల్లాహ్ తాలాతో దుఆ చేయుచున్నను. మరల ఇట్లనిరి, అనారోగ్య సమయంలో నేను ప్రతి రోజు వారి ఆరోగ్య నివేదకను తయారు చేసేవాడిని. నూరి గారు ప్రతిరోజు వారి నివేదికను నాకు పంపేవారు. మరల వారిట్లు తెల్పిరి: ఒక రోజు నా చేయిని పట్టుకొని ఎంతో ఉద్వేగంతో హుజూర్ గారి సేవలో పంపించుటకు మన వద్ద జబ్బుకు చెందిన విషయం తప్ప మరో సంతోషకరమైన విషయమే లేదా అని అనిరి.

ఇలాంటి విషయాలతో కూడిన లేఖలను అనేకులు వ్రాసారు. వారి విశిష్టతలను కొనియాడారు. వారి విధేమత, సానుభూతిని గూర్చి అనేకులు వ్రాసారు. ఖిలాఫత్ పట్ల గల అభిమానమును, అనుబంధమును గూర్చి ఒకసారి నా శ్రీమతి ప్రశ్నించినప్పుడు వారే స్వయముగా ఇలా సమాధానమిచ్చిరి. నా శ్రీమతి వారితో వర్తమాన ఖలీఫా కోసం మీరు దుఆలు చేస్తూనే ఉంటారు, కావున నా కోసం మా పిల్లల కోసం కూడ దుఆ చేయగలరని కోరగా, వారు ఖలీఫా కోసం చేసే ప్రత్యేక సజ్దాలలోనే వారి భార్య పిల్లల కోసం కూడ దుఆ చేస్తుంటానని సమాధానం ఇచ్చిరి. వారు ఈ సమాధానం ఇస్తున్నప్పుడు వారిలో ఉద్వేగభరిత భావాలు కనిపించెనని నా శ్రీమతి నాకు తెల్పింది. జమాఅత్ అమీర్ల మరియు వారి పై అధికారుల పట్ల చూపించే విధేయత ప్రామాణికము కూడ చాలా గొప్పగా ఉండేది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహి తాలా అనారోగ్యముతో బాధ పడుచున్న సమయంలో అనగా 2000 సం॥ జరిగిన సంఘటన ఇది. నేను మిర్జా ఖుర్షీద్ అహ్మద్ ఇద్దరం ఇక్కడికి అనగా లండన్‌కు వచ్చాము. నేను ఆ రోజులలో నాజిరే ఆలాగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. ఒక విషయంలో నాకు వారికి భేదాభిప్రాయాలు ఏర్పాడ్డాయి. అందుకని వారు కఠినముగా నా సలహాను ఖండించిరి. ఆ విషయం అంతటితోనే ముగిసింది. కొన్ని రోజుల తరువాత నేను లండన్ నుండి రబ్వాకు వారి కంటే ముందుగా వెళ్ళాను. తరువాత కొన్ని రోజులకు వారు రబ్వా వచ్చిరి. ఒకరోజు నా కార్యాలయమునకు వచ్చి ఎంతో వినమ్రతతో కూర్చుండిరి. కొద్ది సేపటి తరువాత నేను క్షమాపణలు అడుగుటకు వచ్చాను, నేను పెద్ద పొరపాటు చేశానని తెల్పిరి. అందుకు ఎలాంటి పొరపాటు నాకేమి గుర్తుకులేదు కదా! అని వారికి బదులు ఇవ్వగా, వారు సమాధానం ఇస్తూ లండన్‌లో నేను ఒక విషయంలో మీ మాటను విభేదిస్తూ పలికిన పలుకులలో కొంచం కోపం కూడ కలసినట్టుంది. ఈ విధానం అమీరు పట్ల అవిధేయతను చూపించును. కావున నేను క్షమాపణలు అడుగుటకు వచ్చానని తెల్పిరి. ఏం పర్వాలేదని నేను ఎన్ని సార్లు చెప్పిన కూడ వినకుండా పదే పదే క్షమాపణలు కోరడం ప్రారంభించిరి. ఇది వారి విధేయత, హోదా దారుల పట్ల గల గౌరవం. సంస్కరణ కార్యక్రమాలన్ని తమ గృహము నుండే ప్రారంభించేవారు. ఇతరులను చక్కదిద్దుటకు ప్రయత్నిస్తూ తమ పిల్లలను స్వతంత్రముగా వదిలి వేసేవారు కాదు. కొన్ని సంవత్సరాల క్రితం నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారసులను ఉద్దేశిస్తూ ఒక లేఖ వ్రాసాను. అందులో నేను వారి బాధ్యతలను గుర్తుచేశాను. నాకు అందిన కొన్ని పిర్యాదులను గూర్చి అందులో పేర్కొనుచూ వారిటి దూరం చేయుటకు ప్రయత్నించగలరని కోరినాను. ఈ లేఖను నేను పాకిస్తాన్ పంపిస్తూ, పాకిస్తాన్‌లో ఉన్న వారసులందరిని సమావేశపర్చి వారికి నా ఈ లేఖను చదివి వినిపించుమని వారిని ఆదేశించడమైనది. ఈ లేఖను వారు మసీహ్ కుటుంబీకుల ముందు చదివి వినిపించిన తరువాత ఎంతో ఉద్వేగంతో ఇలా ప్రసంగించిరి. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఖలీఫతుల్ మసీహ్ నిర్ధేశించిన ప్రామాణాలకు అనుగుణముగా నా సంతానం కూడ అందుబాటులో లేరు. నేను వారికి వారి సంతానానికి కూడ తెలియ జేయునదేమనగా, ఇలాంటి బలహీనతల నుండి శాశ్వతముగా దూరముండవలెను. వర్తమాన ఖలీఫా మన నుండి ఆశించుదానిని మనము ఆచరించి చూపుటకు ప్రయత్నించవలెను.

ఇది వారి సత్యతకు స్వచ్ఛతకు నిదర్శనం. అల్లాహ్ తాలా వారి సంతానానికి వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించు గాకా!. అల్లాహ్ తాలా జమాఅత్ కోసం, ఖలీఫాల కోసం విధేయత, స్వచ్ఛత గల వ్యక్తులను అధికముగా ప్రసాదించుగాకా!.

గౌ॥ సాహెబ్జాదా మిర్జా అనస్ అహ్మద్ గారు, వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మహుల్లాహ్ తాలా పెద్ద కుమారులు, వీరు మియాం ఖుర్షీద్ అహ్మద్‌ను గూర్చి ఇలా నాకు లేఖ వ్రాసిరి. సోదరుడు మియాం ఖుర్షీద్ అహ్మద్ జీవితమంతయు ఖిలాఫత్ నీడలో గడిపిరి. చివరి శ్వాస వరకు జమాఅత్‌కు సేవలందించిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!, వారి సేవలను స్వీకరించుగాకా!, అనంత శుభములతో, అనుగ్రహములతో వారిని సత్కరించుగాకా!, వారు తమ పూర్తి హక్కులను నిర్వహించిరి. వారు సత్యాన్ని వ్రాసిరి. నిశ్చయముగా వారు తమ హక్కులను నెరవేర్చినారు. అల్లాహ్ తాలా మనందరికి కూడ మన హక్కులను చెల్లించు భాగ్యమును ప్రసాదించుగాకా!, నమాజ్‌ల తరువాత నేను వారి జనాజ నమాజ్‌ను చదువించెదను. ఇన్షా అల్లాహ్.

☆ ☆ ☆

( 1వ పేజీ తరువాత చదువుము)

తిరుగుబోతు కుర్రకారును వారి (స)ని దూషించుటకు, వారిని వెళ్ళగొట్టుటకు నియమించిరి. వారి అరుపులకు ఒక గుంపు ప్రోగుకాగా, వారు దారికి ఇరువైపుల నిలబడి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై రాళ్ళు రువ్వసాగిరి. హజ్రత్ జైద్ (ర) ఢాలులా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబడి వారి(స)ని రాళ్ళ దాడి నుండి కాపాడుటకు ప్రయత్నించిరి. కాని వారు ఒక్కరే ఎలా కాపాడగలరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మడిమెలు రక్తం కారడం ప్రారంభించాయి. వారి(స) బూట్లు రక్తంతో నిండిపోయినవి. హజ్రత్ జైద్ (ర) కూడ చాలా గాయాలు అయినాయి. వీరివురు మక్కాలోని ఇద్దరు నాయకులు ఉత్బా మరియు షోఅబా ల ద్రాక్ష తోటలో చేరునంత వరకు వారు వెంబడించిరి.

మొత్తానికి తఆఇఫ్ ప్రయాణం మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంతో బాధకర దినముగా మారింది. హజ్రత్ ఆయిషా (ర) ఒకసారి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఒహద్ రోజు కన్న మిక్కిలి బాధాకరమైన రోజు ఏదైన ఉందా? అని ప్రశ్నించిరి. (ఒహద్ యుద్ధంలో వారి (స) రెండు దంతాలు విరిగిపోయాయి, వారి ముఖానికి గాయం కూడ అయింది). అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చిరి: ఆయిషా! నేను మీ జాతి ప్రజలతో చాలా బాధలను అనుభవించాను. కాన్ని అన్నింటికన్న ఎక్కువ బాధను తఆఇఫ్ నగర ప్రయాణ సమయంలో అనుభవించాను. ఆ సమయంలో నేను దు:ఖముతో తల వంచుకొని నడుచుకుంటూ వచ్చాను. ఒక మబ్బు తెప్ప నాకు నీడనిస్తూ నా వెంట వచ్చింది. అప్పుడు పర్వతాల దేవదూతలు నన్ను పిలిచిరి. నాకు సలాం చేసిన తరువాత ఇలా అనిరి. నేను పర్వత దేవదూతను. నన్ను నీ దేవుడు నీ వైపు పంపెను. తద్వారా నీ ఆదేశానుసారం నేను నడుచుకొందును. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఈ రెండు పర్వత శ్రేణీల మధ్య ఉన్న ఆ లోయ ప్రజలపై ఈ పర్వతాలను పడవేయడం నీకు సమ్మేతమేనా?. అని ప్రశ్నించెను. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దు వద్దు అని అడ్డుకొనిరి. అలా చేయకుము. అల్లాహ్ తాలా వారి వారసులలో తప్పకుండా ఏకేశ్వరున్ని ఆరాధించేవారు , అతనికి మరేవరిని సాటిగా చేయవారు జన్మింపజేయుననే నమ్మకం నాకు గలదు. (బుఖారి)

తమ ఉపన్యాసం చివరిలో సయద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సెప్టెంబర్ 8, 2017 నాటి జుమా ప్రసంగంలోని కొన్ని ఉపదేశాలను వినిపించిరి. హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: మనకు మన ప్రచార కార్యక్రమాలలో ఒక క్రమమును అనుసరించవలసిన అవసరం ఎంతైన గలదు. సంవత్సరంలో ఒకటి రెండు సార్లు శిక్షణ వారోత్సవాలు, ప్రచార వారోత్సవాలు జరుపుకుంటు రోడ్లపై నిలుచోని లిటరేచర్స్‌ను పంచిపెట్టి ప్రచార హక్కు నెరవేరిందని భావించకూడదు. అల్లాహ్ వివేకం, మంచి ఉపదేశం, స్పష్టమైన ఆధారాలతో ప్రచారం చేయమని ఆదేశించాడు. అందుకు అనుగుణముగా నడుచుకోవడం మన కర్తవ్యం. నిరంతరం దానిని కొనసాగించుకుంటూ ఉండాలి. అందుకు ఫలితాలను ఇవ్వడం నా పని అని అల్లాహ్ తెలుపడం జరిగింది. ఎవరు మార్గదర్శనం పొందెదరు, ఎవరు మార్గ భ్రష్టవుదురు అనే విషయాలు అల్లాహ్ తాలాకు తెలియును. ఒకవేళ మనలను ప్రశ్నించదలచినచో నీవు సందేశాన్ని అందించావా? ఎందుకు నీవు ప్రచార హక్కును నెరవేర్చలేదని ప్రశ్నించును. ఎవరు సన్మార్గంను అవలంభించెదరు? ఎవరు దుర్మార్గమును అవలంభించెదరు? అనే విషయం కేవలం అల్లాహ్ తాలాకే తెలియును. ఒకవేళ మనం మన బాధ్యతను నెరవేర్చినచో మనం మరణించిన తరువాత ప్రపంచీకులు మాకు సందేశం అందలేదని అల్లాహ్ తాలా ముందు సమాధానం ఇవ్వరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: ఇస్లాం రక్షణ మరియు సత్యాన్ని బహిర్గతం చేయుటకు అన్నిటికన్న ముందు నీవు స్వచ్ఛమైన ముస్లిం ఉదాహరణను నిరూపించి చూపుము. రెండవది ఇస్లాం విశిష్టతలను, ప్రత్యేకతలను ప్రపంచములో వ్యాపింపజేయుము. మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి. ప్రచారం చేయుటకు ముందు మీరు మీ పరిస్థితులను చక్కదిద్దుకోవడం చాలా అవసరం. మానవుడు ఒక స్వచ్ఛమైన ముస్లింగా మారినప్పుడు ప్రజలు ఆకర్షింపబడరు అనేది అసాధ్యం. నడవడికను చూసిన తరువాత ప్రజలు ఆకర్షితులవుతారు. ఈ విధముగా ప్రచారం చేయుటకు ముందే ప్రచారానికి కావలసిన మార్గాలు తెరుచుకుంటాయి. అల్లాహ్ తాలా మనందరిని ఇందుకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును ప్రసాధించుగాకా!. ఈ ఉపన్యాసం తరువాత మొదటి రోజు మొదటి సమావేశం ముగిసింది.

మొదటి రోజు రెండవ సమావేశం:

నమాజ్ జొహర్ మరియు అసర్ తరువాత మొదటి రోజు రెండవ సమావేశం 2:15 నిమిషాలకు గౌ॥ మౌలాన ముహమ్మద్ ఇనాం ఘోరి నాజిరే ఆలా వ అమీరే జమాఅత్ అహ్మదియ్య ఖాదియాన్ గారి అధ్యక్షతన ప్రారంభమైనది. పవిత్ర ఖుర్ఆన్ పఠనముతో సమావేశం ప్రారంభము కాగా, గౌ॥ తారిఖ్ అహ్మద్ తారిఖ్‌గారు అస్సఫ్ అధ్యాయపు 7 నుండి 10 వరకు గల సూక్తులను పఠించిరి. గౌ॥ ఎం. నాసిర్ అహ్మద్ గారు నాయిబ్ నాజిర్ ఇస్లాహ్-వ- ఇర్షాద్ దక్షిణ భారత దేశీయులు పై సూక్తులకు ఉర్దూ అనువాదమును వినిపించిరి. ఆ తరువాత గౌ॥ నసర్ మినల్లాహ్ జామియా అహ్మదియ్య ఖాదియాన్ ఉపాధ్యాయులు గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలలైహిస్సలాం పవిత్రమైన ఈ క్రింది పద్యంను .....

نشاں کو دیکھ کر انکار کب تک پیش جائے گا
ارے اک اور جھوٹوں پر قیامت آنے والی ہے

మధుర స్వరంతో ఆలాపించిరి.

ఈ సమావేశపు మొదటి ఉపన్యాసం గౌ॥ ఇనాయతుల్లాహ్ గారు ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ -వ- ఇర్షాద్ తాలిముల్ ఖుర్ఆన్ వఖ్ఫే ఆర్జి "నేటి కాలంలో పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆవశ్యకత మరియు ప్రాముఖ్యత, జమాఅత్ సభ్యులు పదవిదారుల బాధ్యతలు" అనే అంశంపై చేసిరి. వీరు ముందుగా జుమా అధ్యాయపు 3,4 వ సూక్తులను పఠించి వాటి అనువాదంను చదివి వినిపించిరి. మరల వారిట్లు ఉపన్యసించిరి. ఈ సూక్తులలో హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి రెండవ అవతరణ మరియు వారు నెరవేర్చవలసిన గొప్ప బాధ్యతలను గూర్చి గలదు. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన శాశ్వత గ్రంథము అన్ని కాలాలలో దాని ప్రాముఖ్యతను, అవసరమును తెల్పుతుంది. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి అవతరణ అరబ్ దేశంలో స్వయముగా వారి ఉనికి ద్వారనే జరిగింది. అట్టి కాలంలో అంధాకారం, భ్రష్టత్వం నలువైపుల ప్రజల్వరిల్లుచుండెను. మానవజాతి మనుగడ అతి హీనముగా ఉండేది. దాని రూపమును తెల్పుచూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలిపెను.

ظَهَرَ الْفَسَادُ فِي الْبَرِّ وَالْبَحْرِ

అనగా ఎడారులు, సముద్రాలు రెండింటిలో అరాచకాలు చెలరేగు చున్నాయి. ఆ దుష్ట, దుర్మార్గ కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక పరిపూర్ణ, సంపూర్ణ శాశ్వత ధర్మ గ్రంథాన్ని అనగా పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము ద్వారా దేవుని అద్వితీయ శక్తుల ద్వారా, అల్లాహ్ తాలా సహాయ సహకారముల ద్వారా మానవజాతిలో ఒక పవిత్రమైన మార్పును తీసుకవచ్చి వారిలో ఒక గొప్ప విప్లవంను సృష్టించిరి.

మరల వారు పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి ఖలీఫాల ఉపదేశాల ఆధారముగా తాలిముల్ ఖుర్ఆన్ వఖ్ఫే ఆర్జి ప్రాముఖ్యత, ఆవశ్యకతపై అవగాహన కల్పించిరి. మరల వారు సయద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి కొన్ని ఉపదేశాలను వినిపించిరి. హుజూర్ అన్వర్ తమ జుమా ప్రసంగం సెప్టెంబర్ 24, 2004లో ఇలా తెల్పినారు. తాను స్వయముగా మరియు తన భార్య పిల్లలు పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించాలి, దాని అనువాదంను చదవాలి అనే ఆలోచన ప్రతి అహ్మదికి ఉండాలి. అదే విధముగా వారు హజ్రత్ మసీహ్ హౌవూద్ అలైహిస్సలాం విశ్లేషనను చదువుట వైపు శ్రద్ధను కనబర్చాలి. ఒకవేళ మనము పవిత్ర ఖుర్ఆన్‌ను పై విధముగా పారాయణం చేయనిచో అది విచారించదగిన విషయం. ఒకరు అహ్మది అనిపించుకున్న తరువాత ఈ నిబంధనలపై ఆచరించకుండా జమాఅత్‌తో దూరమవుచున్నామా? అని ప్రతి ఒక్కరు తమను గూర్చి ఆలోచించుకోవాలి. అంతేగాకా మనకు లభించు ప్రతి ఒక్కటి పవిత్ర ఖుర్ఆన్ శుభముల ద్వారానే లభించుననే విషయంను కూడ ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి.

(రాబోవు సంచికలో)

**( 12 వ పేజి తరువాత చదువుము)**

శ్రేయస్సును కలిగించవచ్చును. ”

ఆ విధముగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దైవాదేశానుసారము తన ధర్మమును అనుసరించు వారికి స్త్రీలతో సత్ప్రవర్తనతో, మేలు చేకూర్చే విధముగా, నీతి వంతముగా, ఉత్తమముగా వ్యవహారించుమని ఆజ్ఞాపించారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అనుహా ఉల్లేఖనం ప్రకారము ప్రవక్త (స) గారు ఇలా ఉపదేశించారు:

“ మీలో ఎవరైతే తమ భార్యలతో ఉత్తమ రీతిలో వ్యవహరించెదరో వారే అందరి కన్న ఉత్తములు. మరియు నేను నా గృహిణితో మీ అందరి కంటే ఉత్తమముగా వ్యవహరించువాడను.”

(తిర్మిజి, కితాబుల్ మనాకిబ్......)

ఒకసారి వచ్చిన ప్రస్తావన ప్రకారం, ఆం హజ్రత్ సల్లల్లాలహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణులు ఒక ప్రయాణంలో వారి (స) తో ఉండిరి. ఒక అబిసీనియా బానిస గీతములు పాడుచుండగా ఒంటెలు వేగంగా నడవసాగాయి. అంతేగాకా బహుశా ఎవరైనా క్రింద పడిపోతారేమోననే భయము కూడ కలుగసాగింది. అప్పుడు హుజూర్ (స) ఇలా ఆదేశించారు. ‘‘చూడుము ఒంటెలను నెమ్మదిగా నడుపుము. వీరు గాజు పలకము మరియు అద్దము లాంటి వారు, పగల కూడదు.” (ముస్లిం)

ఒకసారి హుజూర్ (స) గారి సతీమణి హజ్రత్ సఫియా (ర) హుజూర్‌తో పాటు ఒంటె పై ప్రయాణించసాగిరి. ఒంటె కాలు జారడం వలన ఇద్దరు క్రింద పడిపోయారు. దగ్గరే ఉన్న హజ్రత్ తలహా (ర) ముందుకు పరుగెత్తి హుజూర్ గారిని లెవనెత్తుటకు ప్రయత్నించగా, హుజూర్ గారు ఇలా సూచించిరి: **“అలైక బిల్ మర్‌అతి, అల్ మర్‌అతి అల్ మర్ అతు”** అనగా మెదట స్త్రీలను కాపాడుము, మొదట స్త్రీలను కాపాడుము.

హజ్రత్ ఆయిషా (ర) ఇలా ఉల్లేఖించిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏనాడు కూడ ఎలాంటి కఠినమైన పదాలను తమ నాలుకపై ఉచ్చరించే వారు కాదు. అదే విధముగా తమరు అందరి కంటే ఎక్కువ మృదు స్వభావికులు, మరియు చాలా మర్యాదస్తులు. సాధారణ వ్యక్తుల వలె ఇంట్లో మహిళలను ఇబ్బందులకు గురి చేసేవారు కాదు. తమరి ముఖముపై ఏనాడు కూడ దురుసుతనపు ఆనవాళ్ళు కనిపించేవి కావు. ఎల్లప్పుడు వారు చిరునవ్వు చిందిస్తుండేవారు. హజ్రత్ ఆయిషా (ర) మరల ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో తమరి ఏ సేవకునిపై లేదా ఏ సతీమణిపై ఏనాడు చేయి ఎత్తలేదు.

(షమాయిల్ తిర్మిజి .........)

హజ్రత్ ఖదీజ (ర) గారి జీవితంలోనే గాకుండా వారి మరణం తరువాత కూడ ఎన్నో సంవత్సరాల వరకు హుజూర్ (స) ద్వితీయ వివాహం చేసుకోలేదు. పైగా హుజూర్ (స) హజ్రత్ ఖదీజ (ర) గారి పై గల ప్రేమాభిమానాలను, వారి ఇరువురి ప్రేమ పూర్వక జీవన శైలిని ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటు ఉండేవారు. హజ్రత్ ఖదీజ (ర) గారి ద్వారా కల్గిన సంతానము యొక్క శిక్షణ, పోషణ భాధ్యతలను ఎంతో ఉత్తమముగా నిర్వహించిరి. వారి హక్కులను చెల్లించడమే గాకుండా వారిని ఖదీజ (ర) యొక్క న్యాసముగా భావించేవారు. వారి పట్ల అధికమైన ప్రేమను చూపేవారు. హజ్రత్ ఖదీజ (ర) గారి చెల్లెలు హాలా గారి పిలుపు వినబడగానే లేచి నిలబడి ఆమెను స్వాగతించేవారు. ఇంట్లో ఏదేని జంతువును కోసినప్పుడు అందులో నుండి కొంత మాంసంను హజ్రత్ ఖదీజ (ర) గారి చెల్లెలు మరియు వారి స్నేహితురాళ్లకు కూడ పంపించమని ఆజ్ఞాపించేవారు.

(ముస్లిం కితాబుల్ ఫజాయిల్)

హజ్రత్ ఆయిషా (ర) ఇలా ఉల్లేఖించిరి: నేను ఎప్పుడైన విసుగు చెందుతు ఓ ప్రవక్త ! అల్లాహ్ తాలా మీకు ఇంత మంది ఉత్తమ భార్యలను ప్రసాదించాడు. ఇప్పుడు ఆ వృద్ధురాలి ప్రస్తావన ఎందుకు? వదిలిపెట్టుము అని చెప్పినప్పుడు, హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చేవారు. లేదు, లేదు, నేను నిస్సహాయుడిగా, ఒంటరిగా ఉన్నప్పుడు ఖదీజాయే నాకు అండగా నిలిచింది. ఆమే తన ధనముతో సహా నాపై ముగ్దురాలైనది. మరియు అల్లాహ్ తాలా నాకు ఆవిడ ద్వారనే సంతానమును అనుగ్రహించాడు. ప్రజలు నన్ను తిరస్కరించిన సమయంలో ఆమె నా సత్యమును దృవీకరించింది. ”

(ముస్లిం కితాబుల్ ఫజాయిల్..)

హజ్రత్ ఆయిషా (ర) ఇలా ఉల్లేఖించిరి. “నేను వివాహము చేసుకొని వచ్చిన తరువాత నేను హుజూర్ (స) గారి ఇంట్లో నేను ఆట బొమ్మలతో ఆడుకునే దానిని. నాతో పాటు నా స్నేహితురాల్లు కూడ ఉండేవారు. వారు కూడ నాతో కలసి బొమ్మలతో ఆటలు ఆడుకునేవారు. మేము ఆటలు ఆడుచుండగా హుజూర్ (స) ఇంటికి వచ్చినప్పుడు నా స్నేహితురాల్లు హుజూర్ (స) ను చూసి అటు ఇటు పరుగెత్తుచుండే వారు. కాని హుజూర్ (స) మరల వారిని ఏకం చేసి నా వద్దకు తీసుకవచ్చె వారు. మళ్లీ వారు నాతో కలసి ఆడుకునేవారు.”

(సహి బుఖారి, కితాబుల్ అదబ్................)

హజ్రత్ అనస్ (ర) ఉల్లేఖనం ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు, ఒక వ్యక్తి ఇద్దరు అమ్మాయిల పోషణ, పర్యవేక్షణ సరిగా చేసినచో ఆ వ్యక్తి నేను స్వర్గములో ఈ రెండు వ్రేళ్ల మాదిరిగా కలిసి ప్రవేశించెదము. ఇలా ఉపదేశిస్తూ హుజూర్ (స) తమ రెండు వ్రేళ్లతో సంజ్ఞ చేశారు.

(తిర్మిజి, భాగము..................)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలను వేదించకూడదని, హింసించ కూడదని, లేదా మరే విధముగానైన ఇబ్బందికి గురి చేయ కూడదని తీవ్రముగా హెచ్చరించేవారు. ఆ విధముగా ఒక సందర్భమున హుజూర్ (స) ఇలా ఉపదేశించారు. “మీలో ఎవరైనా గాని తన భార్యను ఒక బానిసను హింసించినట్లుగా హింసించి, మరుసటి రోజు తన లైంగిక కోరికలను తీర్చుకొనుటకు ఆమే వద్దకు వెళ్ళకుము.”

(బుఖారి, నికాహ్ గ్రంధము...........)

“ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుమార్తే హజ్రత్ ఫాతిమా (ర) ఒకసారి హుజూర్ (స) ను కలువడానికి వచ్చినప్పుడు హుజూర్ (స) నిలబడి ఆమెను స్వాగతించారు, ఆమె చేతిని పట్టుకొని ముద్దాడారు. తమ వద్ద కూర్చోబెట్టుకున్నారు.”

(సునన్ తిర్మిజి....)

కరుణామూర్తి(స) గారు తమ పిన తండ్రి హజ్రత్ హంజా(ర) గారి కాలేయమును నమిలిన హిందాను మక్కా విజయ సందర్భమున అధికారము ఉన్నప్పటికి క్షమించారు. అంతేగాకుండా ప్రతిరోజు తమపై చెత్త పడవేసే వృద్ధురాలు అనారోగ్యముగా ఉన్నదని తెలుసుకొని ఆమెను పరామర్శించుటకు వెళ్లారు. మరొకసారి ఒక వృద్ధురాలి బరువును తన తలపై మోస్తూ ఆమె ఇంటి వరకు చేరవేయగా ఆ వృద్ధురాలు ముహమ్మద్ పేరు గల ఒక మాంత్రికుడు ఉన్నాడని, అతడు ఒక క్రొత్త ధర్మము పేరున ప్రజలను ప్రలోభపెట్టుచున్నాడని తెల్పుచూ, అతనికి దూరముండుము అని చెప్పగా వారు (స) సంపూర్ణ కటాక్షముతో నేను ఆ ముహమ్మద్ అని, స్వయముగా వారు పరిచయం చేసుకొనిరి. అందుకు ఆ వృద్ధురాలు హుజూర్ (స) తో నీ మంత్రము బాగానే పనిచేసింది. కావున నేను నీ ధర్మములో చేరెదను అని వారి (స) పై విశ్వాసమును తీసుకవచ్చినది. అదే విధముగా ముస్లింలకు నష్టమును కల్గించాలని చూసిన ఒక యూదుల స్త్రీని కూడ వారు తమ కటాక్షముతో క్షమించి వేశారు.

మన ప్రియతమ నాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం చివరి క్షణంలో తుది శ్వాస తీసుకొనుచున్న వేళలో కూడ హజ్రత్ ఆయిషా (ర) గారితో ఇలా ఉపదేశించిరి. ఓ ఆయిషా!, ఖైబర్‌లో యూదులు మహిళ ద్వారా నాకు ఇచ్చిన ఆ విషం బాధ నాకు నేటికి గోచరిస్తుంది. ఇప్పుడు కూడ ఆ విషపు ప్రభావంతో నా శరీరం మంట, కత్తిరింపుల వలే ఉన్నది. కాని అల్లాహ్ ప్రవక్త (స) ఎవరితోను తన కొరకు ప్రతీకారము తీర్చుకునేవారు కాదు. ఈ విధముగా కూడ వారు (స) ఆ మహిళలను క్షమించి వేశారు.

(సహీ బుఖారి, ..)

తమరి జీవితపు తుది హజ్ యొక్క వీడ్కోలు సందర్భముగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ధర్మమునకు ఆదేశించిన అమూల్యమైన విషయంలో ఒకటి స్త్రీలతో ఉత్తమ రీతిలో వ్యవహరించుటను గూర్చి గలదు.

**(రాబోవు సంచికలో)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 22 Feb 2018 Issue No. 8

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జగత్తు దయానుసాగరుడి స్థానములో.

(మహిళలతో, బాలలతో, బానిసలతో మరియు జంతువులతో సత్ప్రవర్తన దర్పణములో)

(వ్యాస కర్త: ఇబ్రాహీం సర్వర్ మురబ్బి సిల్‌సిలా, ఖాదియాన్. అనువాదం : ముహమ్మద్ అక్బర్ తమ్మడపల్లి)

అల్లాహ్ తాలా తన పవిత్ర ప్రవచనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కరుణాకృతి దాల్చిన వారని మరియు వాత్సల్య రూపుడని తెల్పుచూ ఇలా ఉపదేశించినాడు: అనగా ఓ విశ్వాసులారా! మీ వద్దకు మీ జాతి నుండి ఒక వ్యక్తి ప్రవక్తగా వచ్చినాడు. మీరు కష్టాలలో ఉన్నచో అతడికి బాధ కల్గును. మరియు అతడు మీ మేలు కొరకు తీవ్ర ఆకలితో ఉండును. మరియు విశ్వాసులను ప్రేమించును. వారు చాలా కరుణామయులు.

అనాధిగా వస్తున్న అల్లాహ్ సాంప్రదాయమేమనగా, అతడు తన ప్రజల సన్మార్గము కొరకు కరుణామయుడిగా ప్రతి కాలంలో సమయం, పరిస్థితుల అవసరాల మేరకు ప్రవక్తలను మరియు అవతార పురుషులను పంపిస్తున్నాడు. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ సూక్తి **వ రహ్మతి వసీఅత్ కుల్ల షైయిన్** (ఆరాఫ్ : 157) దేవుని కరుణా వలయం ప్రతి వస్తువుపై ఆవరించి ఉన్నది. ఈ సూక్తి ప్రకారమే అతని సంస్కర్తలు మరియు ప్రవక్తలు దేవుని శక్తి, సామర్ధ్యలను తమ తమ జాతులు మరియు మతముల వారిపై బహిర్గతము చేస్తున్నారు. కాని అల్లాహ్ తాలా ధర్మ పరిపూర్ణత ప్రకటన చేస్తూ హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేయుటతో పాటు వెంటనే తమరి (స)ని ఖుర్ఆన్ సూక్తి **వమా అర్సల్ నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్** (అన్బియా: 108) ద్వారా శాశ్వత సమయం వరకు నిలిచి ఉండే మహత్తర ఆకాశపు భిరుదుతో సత్కరించడము జరిగింది. దీని ఫలితముగా తమపై గల బాధ్యతలను వారు (స) తమ జీవితమంతయు అత్యున్నత మరియు ఉత్తమ రీతిలో నిర్వర్తించారు. వారు అపరిచితులనే గాకా, శత్రువులు, మిత్రువులు, పొరుగువారు, బానిసలు, బంధువులు, స్త్రీలు, పిల్లలు, నాయకులు, పశు పక్షాదులు, వృక్షాలు, రాతి శిలలు మొ॥ వారందరిని, వాటన్నింటిని తన కరుణామయ ఔదార్యముతో జలమయం చేశారు.

హదీసు ఖదుసీలో **లౌలాక లమ్మా ఖలక్‌తుల్ అఫ్లాక్** (బహరుల్ అన్వార్) అనగా అల్లాహ్ తాలా, సర్వలోకాల నాయకుడు సల్లల్లాహు అలైహి వసల్లంను సంబోదిస్తూ ఓ ముహమ్మద్! ఒకవేళ నిన్ను పుట్టించు ఉద్దేశము లేకున్నచో మేము ఈ సర్వ లోకాలను సృష్టించేవారము కాదు అని తెల్పినాడు. దీని ద్వారా సర్వలోకాలలో గల అణువణువు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణామయ ఔదార్యముతో అనుగ్రహించబడిందని స్పష్టమగుచున్నది. ఎందుకనగా తమరి (స) శుభప్రదమైన ఈ అస్తిత్వమే ఈ సర్వ లోకాలకు మేలు కల్గించును.

ఈ సంక్షిప్త పీఠిక తరువాత ప్రపంచ దయానుసాగరుడి స్థానములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీలు, పిల్లలు, బానిసలు మరియు జంతువుల పట్ల చూపిన ఉపకారము మరియు వారి పట్ల ప్రదర్శించిన అత్యంత అనురాగము, సత్ప్రవర్తనలతో కూడిన సంఘటనలు మరియు ఆదేశముల మహా సముదాయము నుండి కొన్నింటిని ఇక్కడ ప్రవేశపెట్టుచున్నాను. తమరి జీవితములో గల కటాక్ష మరియు కరుణా ఘటనలు, ఆకాశములో నక్షత్రముల వలె పరిపూర్ణముగా, నిండుగా కనిపిస్తున్నవి. అల్లాహ్ తాలా ఆ మహోన్నత ఉపకారి మరియు కరుణామయుడి ద్వారా ఈ ప్రపంచ సకల లోకులపై ఏ విధముగా ఉపకారము చేశారనే విషయము ఈ ఘటనల ద్వారా స్పష్టమవుతుంది.

### ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీల పట్ల చూపిన సానుభూతి:

వారు (స) అవతరించిన కాలంలో ప్రపంచము ముఖ్యముగా అరబ్ యొక్క ఆధ్యాత్మిక, నైతిక, ధార్మిక, సామాజిక పరిస్థతులు చెప్పలేని స్థాయికి దిగజారినవి. ప్రజలు రకరకాల చెడు అలవాట్లకు, తప్పుడు పనులకు అలవాటు పడ్డారు. అంతేగాకా బహుదైవారాధనపు ఆచారమునకు, వ్యర్థపు మాటలకు బానిసలై పోయారు. అధిక తెగలు అమ్మాయిల జననమును అవమానకరముగా భావించేవారు, కొన్ని తెగల వారు బాలికలను సజీవంగా సమాది చేసేవారు. పవిత్ర ఖుర్ఆన్ ఈ విషయమును ఇలా స్పష్టముగా వివరించింది.

"అనగా వారిలో నుండి ఎవరికైనా అమ్మాయి (జననం) ని గూర్చిన శుభవార్త నిచ్చినచో వారి ముఖములు నల్లగా మారిపోవును. మరియు ఆగ్రహముతో నిండిపోవుదురు. మరియు ఆ శుభవార్త వలన కలిగిన కీడు నుండి తప్పించుకొనుటకు ప్రజల నుండి దూరముగా తిరుగుతుంటారు." (అన్నహల్: 59-60)

స్త్రీని కాళ్ల చెప్పులుగా భావించేవారు, పిత్రుల వారసత్వంలో నుండి భాగం రావడంను ఆమె అదృష్టముగా భావించే వారు. అలాంటి కాలములో వైభవోపేతుడైనా అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సకల జీవరాశులు, ప్రాణకోటి కొరకు " కరుణామయ ప్రవక్తగా అవతరింపచేయగా వారి (స) కరుణ మరియు దయానుగ్రహము స్త్రీ జాతిని ఎందుకు కాపాడవు. వారి వైభవము నుండి స్త్రీలు ఎందుకు దూరముందురు?."

ప్రస్తుత యుగంలో చాలా బాధకరమైన విషయం ఏమనగా పశ్చిమ దేశాలు మరియు వాటి అడుగు జాడలలో ఆలోచన లేకుండా నడిచే ఇతర సంస్కార దేశములు కూడ స్త్రీని ఇంటికి " మహారాణి "గా కాకుండా కేవలం " వినోద సభల దీపముగా " మార్చారు. మహిళలలో గల మాతృత్వమును, సున్నితత్వమును ముక్కలు ముక్కలు చేయుటకు వారిని "వీది అలంకరణ" గా, తమ వ్యాపార ప్రచార సాధనాలుగా మరియు ప్రకటన కర్తలుగా ఎంచుకొనుచున్నారు. నిజానికి మహిళల సున్నితత్వమును కాపాడుటకై వారిని కఠినమైన పనుల నుండి దూరముగా ఉంచి, కేవలం గృహ సంబంధిత బాధ్యతలను అప్పగించి వారి సహజత్వమును రక్షించుటకే స్త్రీలకు ముసుగు ధరించుము అనే ఆదేశము నివ్వడం జరిగింది.

నేటి బాహ్య ప్రపంచములో స్త్రీల హక్కులను పరిరక్షించాలని ప్రచారం చేయు సంస్థలు, వారికి సమాన హక్కులు కల్పించాలని ఢంకా మ్రోగించు వారు, "అద్దమును జాగ్రతగా పట్టుకొనుము", "మహిళలకు ప్రథమ స్థానం" అని నినాదాలు చేయు పశ్చిమ జాతుల వారు, కరుణామయ ఆకృతి దాల్చిన సల్లల్లాహు అలైహి వసల్లం 1400 పూర్వమే స్త్రీలతో వ్యవహరించు సత్ప్రవర్తనను గుర్చి, తన ధార్మికులకు **కవారీర** మరియు **అలైక బిల్ మర్అతి** అనే అదేశములు ఇచ్చినారని తెలుసుకోవలెను. అంతేగాకా స్త్రీకి నియామకాలు మరియు హక్కులు అనే నినాదముతో ప్రపంచముతో పోరాడే సంస్థలు మరియు వ్యవస్థలు నేటికి ఇప్పించలేని అత్యున్నతమైన, విశిష్టమైన స్థానమును పై విధముగా వారు (స) ఆనాడే కల్పించారు.

స్త్రీల పట్ల గల దైవాజ్ఞలలో ఒక ఆజ్ఞ ఇలా గలదు. " అనగా వారితో ఉత్తమ రీతిలో జీవనము సాగించుము, ఒకవేళ నీవు వారిని అయిష్టపడినచో ఖచ్చితముగా నీవు ఒక వస్తువును అయిష్టపడినచో అల్లాహ్ అందులో చాలా

( 11 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz